


# విజయభాను




విశాఖపట్నం, శనివారం 09-11-2019 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 53 పేజీలు : 8 వెల : 1 రూపాయి




## వియంఆర్డిఏ బాలల పోటీలకు భారీగా వచ్చిన విద్యార్థులు

వార్త 3వ పేజీలో..

## రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు పతంజలి యోగా విద్యార్థులు

వార్త 3వ పేజీలో..

## భీమిలి ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లు

వార్త 8వ పేజీలో..

### ప్రవాసాంధ్రుల సహాయం కొరకు

# కనెక్ట్ టూ ఆంధ్రా వెబ్ పోర్టల్

- రాష్ట్రాభివృద్ధికి సహకరించండి
- సీఎం జగన్ మోహన్‌రెడ్డి



అమరావతి: రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రవాసాంధ్రుల నుంచి వచ్చే సహాయం కొరకు ఏర్పాటు చేసిన కనెక్ట్ టూ ఆంధ్రా వెబ్ పోర్టల్‌ను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. సచివాలయంలోని తన కార్యాలయంలో శుక్రవారం ఈ వెబ్‌పోర్టల్‌ను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. దాతలు, స్వచ్ఛంద సేవా సంస్థలు,

తరువాయి 2లో..

# ఉల్లి నిల్వలపై విజిలెన్స్ దాడులు

అమరావతి: ఒకపక్క భారీ వర్షాలకు ఉల్లి పంట నష్టాలపాలు కావడంతో రైతులు విలవిలలాడుతున్నారు. దెబ్బతిన్న పంటకు సరైన ధర రాకపోవడంతో చాలా మంది రైతులు తాము తీసుకు వచ్చిన ఉల్లిగడ్డను రోడ్లపైనే పడేసి వెళ్తున్నారు. మరోపక్క పెద్దయెత్తున ఉల్లిగడ్డ వర్షాలకుతడిసిపోవడంతో పంట నష్టం వచ్చింది. కానీ ఇప్పటికే గతకొంత కాలంగా ఉల్లిని పెద్దమొత్తంలో గోదాముల్లోనిల్వచేసిన కొందరు వ్యాపారులు ఇప్పుడు బయటకు తీసి ఎక్కువ ధరకు అమ్ముకుంటున్నారు. ముఖ్యంగా నాణ్యమైన ఉల్లిగడ్డ క్వింటాల్‌కు 5700 నుంచి 6000 రూపాయలు పలుకుతోంది. ఇదే రకం ఉల్లిగడ్డ మూడు నెలలక్రితం క్వింటాల్‌కు 1000రూపాయల నుంచి 1700 రూపాయలు పలికింది. ముందు జాగ్రత్తగా గోదాముల్లో దాచిన వ్యాపారులు ఇప్పుడిప్పుడే బయటకు తీస్తుండడంతో తాజాగా శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా వివిద మార్కెట్‌లు, గోదాముల్లో విజిలెన్స్‌అండ్‌ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు నిర్వహించారు. ఒక్కఏపీలోనే 47 చోట్ల తనిఖీలు చేసినట్టుఅధికారులు తెలిపారు. మరో 10 చోట్ల తనిఖీల్లో 26 లక్షల విలువైన 603 క్వింటాళ్ల ఉల్లిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

చాలా మార్కెట్‌లలో ఉల్లిగడ్డ దిగుమతి చేసుకుంటున్న వ్యాపారులు మార్కెట్ ఫీజులు సరిగ్గాచెల్లించకుండా, నిబంధనలకనుగుణంగా పన్నులు చె ల్లించకుండా పెద్దమొత్తంలో ఉల్గిగడ్డ గోదాముల్లో నిల్వ చేసినట్టు అధికారులు గుర్తించారు. మహారాష్ట్ర, కర్నాటక, ఏపీలోని పలు ప్రాంతాల్లో వర్షాలకు పంట పాడైపోవడంతో మార్కెట్‌లోకి తడిసిన ఉల్లినే సరఫరా చేస్తున్నారు. ఇదే పరిస్థితి తెలంగాణలోనే కొనసాగుతోంది. మార్కెట్‌కు వస్తున్నఉల్లిగడ్డలో దాదాపు 90శాతం ఉల్లిగడ్డ

తరువాయి 2లో..

## స్మగ్లర్ల ఆట కట్టిస్తాం



విజయవాడ: మత్తు పదార్థాలను రవాణా చేసే స్మగ్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏపీ డీజీపీ గౌతమ్ సవాంగ్ హెచ్చరించారు. శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. పాఠశాలలు, కళాశాలలకు డ్రగ్స్ సరఫరా చేసే ముఠాల ఆట కట్టిస్తామని పేర్కొన్నారు. మాదక ద్రవ్యాల ఉచ్చులో పడి విద్యార్థులు తమ బంగారు

తరువాయి 2లో..




# మరిన్ని వ్యర్థ నిర్వహణ సంస్థలను గుర్తించాలి

### కలెక్టర్ వినయ్ చంద్ అధికారులకు ఆదేశం

విశాఖ సిటీః జిల్లాలో మరిన్ని వ్యర్థ నిర్వహణ సంస్థలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ అధికారులను ఆదేశించారు. వ్యర్థ నిర్వహణ పై కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యర్థ నిర్వహణ సంస్థలైన హాస్పిటల్స్, హోటల్స్, డయాగ్నిసిస్ కేంద్రాలు, తదితరమైనవి 1119 ఉన్నాయని, మరిన్ని సంస్థలను గుర్తించి వాటి నుండి వ్యర్థాలను సేకరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వ్యర్థ నిర్వహణ సంస్థలపై జివియంసి కఠినంగా ఉండాలని చెప్పారు. నగరంలో వ్యర్థాలు సేకరించేటట్లు గ్రామీణ ప్రాంతంలో కూడా సేకరించాలని, గ్రామీణ ప్రాంతంలో ఆర్.ఎం.పి. డాక్టర్లు, చిన్న, చిన్న హాస్పిటల్స్ లలో ప్రాక్టీస్ చేస్తుంటారని, బయో మెడికల్ వ్యర్థ నిర్వహణ పై వారిని కూడా స్థానిక అధికారులు సమావేశం ఏర్పాటు చేసి వారికి అవగాహన కల్పించి వ్యర్థాలు సేకరణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏజన్సీలోని పాడేరు ప్రాంతంలోను మరియు గ్రామీణ ప్రాంతంలో ఎక్కువగా ఉంటాయని, వీరితో సిహెచ్ఓ మరియు డిఎంహెచ్ఓలు సమావేశమై 15 రోజుల్లో నివేదిక



సమర్పించాలన్నారు. ఆర్.ఎం.పి.లు అందరూ రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్నార లేదాని డిఎంహెచ్ఓని కలెక్టర్ అడుగగా రిజిస్ట్రేషన్ చేసేటపుడు బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ సర్టిఫికేట్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ జారీ చేసిన సర్టిఫికేట్లు ఉన్నతరువాతనే రిజిస్ట్రేషన్ చేస్తున్నట్లు డిఎంహెచ్ఓ కలెక్టర్ కు వివరించారు. డిఎంహెచ్ఓ మరియు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు ప్రైవేట్ సంస్థలు రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు

తరువాయి 2లో..

# సబ్బవరంలో ఘనంగా సీపీయం పార్టీ 102వ వార్షికోత్సవం



సబ్బవరం : మార్క్సిజం పిడివాదం కాదని అది ఒక ఆచరణకు మార్గమని సిపియం పార్టీ నాయకురాలు ఉప్పాడ సత్యవతి స్పష్టం చేసారు. ఈ మేరకు గురువారం ఇక్కడ మూడు రోడ్ల కూడలిలో జరిగిన సిపియం పార్టీ 102వ వార్షికోత్సవం సందర్భంగా ఆమె పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మార్క్సిజం వర్గ పోరాట సిద్ధాంతం కాదని అది ఒక అధ్యాయన పద్దతి కూడా అన్నారు. వాస్తవాలు నుండి సత్యాన్ని గ్రహించడమే దాని ముఖ్య ఉద్దేశ్యమన్నారు. మానవ సమాజ గమనంలో సోషలిజం తిరుగు లేని ముందడుగు వేసిందన్నారు. ముఖ్యంగా పెట్టుబడి దారి ప్రపంచం పరిష్కరించ లేని అంశాలన్నింటినీ శాశ్వతంగా సోషలిజం పరిష్కరించడం జరుగుతుందన్నారు. వెనుకబడిన వ్యవసాయ దేశమైన రష్యా, ప్యూడల ప్రభువుల పాలనలో 300 సంవత్సరాలు మగ్గిన రష్యా సోషలిజం నిర్మాణంతో 20,30 సంవత్సరాల్లో సామ్రాజ్యవాద దేశం కంటే ఉన్నతంగా ఎదిగటమే కారణమన్నారు.

ఈ కార్యక్రమంలో సిపియం పార్టీ నాయకులు ఎం గౌరీష్, ముఠా సంఘ నాయకులు బర్ల రమణ, నూకరాజు, శ్రీను, దేముడు, పెంటయ్య, రమణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు శ్రీ గీతా మౌఖిక పోటీలు

విశాఖపట్నం : వన్‌టౌన్ రాజప్పనాయుడు వీధిలో గల శ్రీ గీతా భవనంలో శ్రీ గీతా ప్రచార సమితి కమిటీ వారి ఆధ్వర్యంలో గీతా జయంతి సందర్భంగా విద్యార్థినీవిద్యార్థులకు డిసెంబర్ 1వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు శ్రీ గీతా మౌఖిక పోటీలను నిర్వహించుచున్నామని సంస్థ అధ్యక్షులు చావలి విశ్వేశ్వరరావు మరియు సంస్థ పిఆర్ఓ ఎం.వి.రాజశేఖర్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తున్నారు.

ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు ఎవరైనా పాల్గొన వచ్చును.

భగవద్గీతలో గల 9వ అధ్యాయంతో శ్లోక పోటీలు జరుగు తాయి. 5 సం॥ల నుంచి 8 సం॥ల వరకు ప్రథమ వర్గంగా, 9 సం॥ల నుండి 12 సం॥ల వరకు ద్వితీయ వర్గంగా, 13 సం॥ల నుంచి 20 సం॥ల వరకు తృతీయ వర్గంగా, 21 నుండి ఆపైబడిన వారు చతుర్థవర్గంగా పరిగణించ బడతారు. 9వ అధ్యాయంపై అవగాహన పొందుటకుగాను నేరుగా ఒన్ టౌన్ రాజప్ప నాయుడు వీధిలో గల శ్రీ గీతా ప్రచార సమితి నందు సంప్రదించి 9వ అధ్యాయంపై గీతా శ్లోకాలతో ముద్రించిన కరపత్రాన్ని పొంది తమ పేర్లను ఈ నెల 25వ తేదీలోగా నమోదు చేసు కొనవలెను. గీతా మౌఖిక పోటీలలో పాల్గొని విజేతలైన ప్రథమ, ద్వితీయ, తృతీయ విభాగ విద్యార్థులకు నగదు బహుమతి కూడా కలదు. ఈ గీతా మౌఖిక పోటీలను సెంచూరియన్ యూనివర్సిటీ విశ్వ విద్యాలయం ఉప కులపతి జి.ఎస్.ఎన్.రాజు ప్రారంభిస్తారు. మరిన్ని వివరముల కొరకు 81066 87755 లేదా 94407 88809 నందు సంప్రదించవలెను.

## రైతుభరోసాపై
# స్పందన కార్యక్రమం

మాకవరపాలెం ; రైతుభరోసా పథకంపై రైతుల్లో నెలకొన్న సందేహాలు, సమస్యలపై ప్రత్యేక స్పందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు మాకవరపాలెం తహసీల్దార్ రాణిఅమ్మాజీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రైతుల ఇబ్బందులను తక్షణమే పరిష్కరించేందుకు గానూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో శనివారం ఉదయం 10 గంటల నుంచి స్థానిక వ్యవసాయాధికారి కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రైతుభరోసా పథకానికి అర్హులై ఉండి, ఇంకా నగదు జమకాని రైతులంతా పట్టాదారు పాసుపుస్తకం, బ్యాంకు ఖాతా పుస్తకం, ఆధార్ కార్డు నఖళ్లతో వ్యవసాయాధికారి కార్యాలయానికి రావాలని సూచించారు. రైతుల సమస్యను తక్షణమే పరిష్కరించి, నగదు జమయ్యేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. ఈ అవకాశాన్ని మండలంలోని రైతులంతా వినియోగించుకోవాలని సూచించారు.

## ఏవిఎన్ కళాశాలకు
# రాష్ట్ర ప్రభుత్వ స్వచ్ఛ భారత్ అవార్డు



విశాఖపట్నం : రాష్ట్ర ప్రభుత్వం యొక్క స్వచ్ఛ ఆంధ్ర మిషన్ సూచనలకు అనుగుణంగా అన్ని విభాగాలలో శుభ్రత మరియు పరిశుభ్రత పాటించడం వలన మరియు విద్యార్థులను ఈ స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగస్వాములను చేసి నందుకు కమిషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్, ఆంధ్ర ప్రదేశ్ వారు రాష్ట్రంలో 10 కాలేజీలకు ఈ అవార్డులను అందజేశారు. విశాఖపట్నం జిల్లా నుండి మిస్సెస్ ఏ వి ఎన్ కళాశాలకు ఈ అవార్డును అందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డి. విజయ ప్రకాష్ గారు మాట్లాడుతూ కళాశాల ఆవరణలో ను మరియు విశాఖపట్నం ప్రాంతాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ఎన్ సి సి మరియు ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు చేపట్టడం వలన ఈ అవార్డు దక్కింది అని ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్తామని తెలియజేశారు. కళాశాల స్వచ్ఛ భారత్ కోఆర్డినేటర్ కెప్టెన్. డాక్టర్.చీ. రామకృష్ణ పర్యవేక్షణలో ఈ స్వచ్ఛభారత్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ అవార్డు ఏవిఎన్ కళాశాలకు రావడం ఆనందదాయకం అని తెలియజేశారు.



విశాఖ పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం 48వ వార్డుకు చెందిన టీడీపీ నాయకులకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ డా. విజయ ప్రసాద్ మళ్ళ.

## విశాఖ జిల్లా నగరాల సర్వసభ్య సమావేశాన్ని
# జయప్రదం చేయండి



మధురవాడ : ఈ నెల పదోతారీకున ఉదయం 9 గంటల నుండి మధురవాడ కొమ్మాది జంక్షన్ మూడుగుళ్ల క్రింద గల త్రిశక్తి కల్యాణ మండపంలో విశాఖ జిల్లా నగరాల సర్వసభ్య సమావేశంను జరగనున్నదని శుక్రవారం సంఘం అధ్యక్షుడు పోతిన సుమన్ వెంకటరావు ఓ ప్రకటనలో తెలిపారు, ఈ కార్యక్రమానికి రాష్ట్ర నగరాల సంఘం అధ్యక్షులు బాయిన వెంకటరావు మరియు కార్యవర్గ సభ్యులు విచ్చేయుచున్నారు, కావున విశాఖ జిల్లా గౌరవ సభ్యులు అందరూ విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చెయ్యాలని ఈ సందర్భంగా కోరారు.

పోలీసు శాఖలో అహర్నిశలు కష్టపడి ప్రజా రక్షణలో భాగమైన హెూంగార్డులకు ఇండ్ల స్థలములు మంజూరు చేయాలని కోరుతూ... నరసన్నపేటలో పనిచేస్తున్న హెూంగార్డులు మంత్రి ధర్మాన క్రిష్ణదాస్ కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం



# గజపతినగరంలో ఘనంగా గౌరమ్మ సారె ఉత్సవం



గజపతినగరంలో గౌరీపార్వతిదేవి అమ్మవారికి సారెను ఊరేగింపుగా తీసుకువెళుతున్న మహిళలు, గ్రామ పెద్దలు

చోడవరం : మండలంలోని గజపతి నగరం గ్రామంలో గౌరీ పార్వతీదేవి అమ్మవారి సారె ఉత్సవం శుక్రవారం సాయంత్రం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మహిళ లంతా రామాలయం వీధి నుంచి వివిధ రకాల పిండివంటలు, స్వీట్లు, పండ్లు, ఫలాహా రాలను పల్లేంలతో ఊరేగిం పుగా బయలు దేరి లక్ష్మీ గణపతి ఆలయం, పంచాయతీ ఆఫీస్, గజపతినగరం జంక్షన్, ఎస్.సి.కోలనీ మీదుగా గౌరీ పరమేశ్వరుల ఆలయం వద్దకు వెళ్ళి పండ్లు, ఫలహారాలను పార్వతీదేవి అమ్మ వారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు కనిశెట్టి రాము నాయుడు, మళ్ల శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు ఆడారి హనుమంతరావు, ఆడారి జగ్గారావు, సురేష్,బుజ్జి స్వామి, పీలా రామ అప్పలనాయుడు, ఆళ్ల రామకృష్ణ, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# ప్రవాసాంధ్రుల సహాయం కొరకు కనెక్ట్ టూ ఆంధ్రా వెబ్ పోర్టల్

ప్రవాసాంధ్రుల నుంచి వచ్చే సహాయం కోసం ఈ వెబ్‌సైట్‌ను రూపొందించారు. దీనికి ముఖ్యమంత్రి ఛైర్మన్‌గా, సీఎస్ వైస్ ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు. కనెక్ట్ టు ఆంధ్రా ద్వారా ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల్లో ప్రవాసాంధ్రుల భాగస్వామ్యం కావాలని గతంలోనే సీఎం పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. వెబ్ పోర్టల్ ప్రారంభం తర్వాత ప్రవాస ఆంధ్రులను ఉద్దేశించి సీఎం మాట్లాడారు. సొంత గ్రామంలో అమలవుతున్న నవరత్నాలు, నాడు-నేడు సహా, ఇతర ప్రభుత్వ కార్యక్రమాలకు ఎవరైనా సహాయం చేయవచ్చు అని అన్నారు. రాష్ట్రం మీద మీ ప్రేమాభిమానాలు చూపించడానికి ఇదొక మంచి అవకాశం. మీరు ఎంత సహాయం చేస్తారన్నది ముఖ్యం కాదు. మీ గ్రామానికి లేదా మీ నియోజకవర్గానికి, మీ జిల్లాలో ఏ కార్యక్రమైనా చేపట్టవచ్చు. దానికి ఎంత మొత్తమైనా సహాయం చేయవచ్చు. మెరుగైన రాష్ట్రం కోసం ఎంతోకొంత మంచి చేయడానికి ఖండాతరాల్లో ఉన్న వారంతా ముందుకు రావాలి అని సీఎం పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ విజయ్‌కుమార్, ప్రణాళికా సంఘం డిప్యూటీ సెక్రటరీ కోటేశ్వరమ్మ, ఏపీఎన్ఆర్టీ ఛైర్మన్ మేడపాటి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# మరిన్ని వ్యర్థ నిర్వహణ సంస్థలను గుర్తించాలి

చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. బయో మెడికల్, డిస్పోజబుల్ సిరంజీలు, సర్జికల్ పార్ట్స్, ఫుడ్ వ్యర్థ పదార్థాలు, తదితరమైన వాటిని వ్యర్థాలు బయటపడేయకుండా వ్యర్థాలు సేకరణకు చర్యలు తీసుకోవాలన్నారు. యలమంచిలి, నర్సీపట్నం మున్సిపాలిటీలలో కూడా డిపిఓ, మున్సిపాలిటీ కమీషనర్లు చర్యలు తీసుకోవాలని చెప్పారు. నగరంలో కుక్కలను పెంచుతున్నారని, వాటికి ఇంజక్షన్లు వేసిన తరువాత ఆ వ్యర్థాలపై షాపులకు వారికి చెప్పాలని పశు సంవర్థక శాఖ జె.డి.ని ఆదేశించారు. జిల్లాలో వ్యర్థాల సేకరణకు మరిడి మరియు వశిష్ట ప్లాంట్‌లు ఉన్నాయని, మరిడి ప్లాంట్ కాపులుప్పాడలో ఉన్నదని, దాని నిర్వహణకు జివియంసి 5 ఎకరాల స్థలం కేటాయించినట్లు మరిడి మేనేజర్ రాజేష్ కలెక్టర్ కు వివరించారు. వ్యర్థాల సేకరణకు ఏ విధంగా చార్జి తీసుకుంటారని కలెక్టర్ అడుగగా హాస్పిటల్స్ లోని ఒక బెడ్ కు నెలకు రూ.180/-లు తీసుకుంటున్నట్లు మేనేజర్ చెప్పారు. మరిన్ని సంస్థలను గుర్తించి వాటిని కూడా అప్పగిస్తామని, రేటు తగ్గించాలని కలెక్టర్ చెప్పారు. వ్యర్థాలు ఏ విధంగా సేకరిస్తారని కలెక్టర్ అడుగగా కేథటర్స్, గ్లౌజస్, ట్యూబులు, బ్యాగ్ లు, డ్రెయిన్స్, డిస్పోజబుల్ సిరంజిలు,ఎప్రాన్స్, తదితర అన్ని ప్లాస్టిక్ సంబంధించిన వాటిని ఎరుపు రంగు గల డస్ట్ బిన్ లో సేకరిస్తామని, శస్త్ర వైద్య వ్యర్థాలు, పాథాలాజికల్ వేస్ట్, మైక్రోబయాలజి వేస్ట్, బయోటెక్నాలజీ వ్యర్థాలు, సాలిడ్ వేస్ట్, దూది, డ్రెసింగ్ వేస్ట్, మాప్స్ బేండేజ్, తదితర వాటిని పసుపు రంగు లో ఉండే డస్ట్ బిన్ లో సేకరిస్తామని, పగిలిన యాంపుల్స్, స్లైడ్స్, శరీరంలో అమర్చిన మెటల్ ఇంప్లాంట్స్ వాటిని బ్లూ బ్యాగ్ లో సేకరిస్తామని మరిడి మేనేజర్ రాజేష్ వివరించారు. త్వరలోనే మరిడి ఎలక్ట్రిక్ ప్లాంట్ డ్రై సిస్టమ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వశిష్ట ప్లాంట్ ఏర్పాటుకు ఎపిఐఐసి ఇచ్చిన రెండు ఎకరాల స్థలం అచ్యుతాపురంలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్లాస్టిక్ లో మైక్రాన్స్ పెంచిన కొలది ఎక్కువగా వాడవచ్చునని, కొన్ని షాప్స్ 50 మైక్రాన్స్ పైనే వాడుతున్నారని, వీధుల్లో పెట్టిన షాప్ లు 50 మైక్రాన్ లకు తక్కువగా వాడుతున్నట్లు హరితాంధ్ర ప్లాస్టిక్ కంపెనీ యజమాని సురేష్ బాబు కలెక్టర్ కు వివరించారు. జిల్లాలో లైసెన్స్ కలిగిన కంపెనీలు ఎన్ని ఉన్నాయని కలెక్టర్ అడుగగా లైసెన్స్ కలిగినవి 9 మంది వరకు ఉన్నారని సురేష్ బాబు కలెక్టర్ కు తెలిపారు. నగరంలో ప్లాక్టిక్ వాడంకంపై ప్రజల్లో అవగాహన పెంచాలని జివియంసి చీఫ్ మెడికల్ అధికారికి కలెక్టర్ ఆదేశించారు. ఫంక్షన్లు చేసేటప్పుడు అక్కడ ప్లాస్టిక్ గ్లాసులు సేకరణకు ఆయా కంపెనీల యజమానులే చర్యలు తీసుకోవాలన్నారు. రీసైక్లింగ్ జిల్లాలోనే ఏర్పాటు చేయాలని చెప్పారు. ఫ్లెక్సీ బేనర్లు వేసే షాపుల యజమానులను వచ్చే సమావేశానికి పిలవాలని చెప్పారు. ఇ- వ్యర్థాలు ఎక్కువగా జివియంసి, విఎంఆర్డిఎ, బిగ్ సి, ల్యాప్ టాప్లు, కంప్యూటర్లు, తదితరమైనవి ఉంటాయని కలెక్టర్ చెప్పారు. జిందాల్ కంపెనీ ఒక్కటి మాత్రమే ఇ-వ్యర్థాలను తీసుకుంటున్నారని ఇ-వ్యర్థాల కంపెనీ మేనేజర్ మాట్లాడుతూ తెలిపారు. రోడ్ సైడ్ లో డంపింగ్ లేకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జివియంసి కమీషనర్ డా. జి. సృజన, డిఎఫ్ఓ సెల్వం, శిక్షణ కలెక్టర్ ప్రతిష్ట, ప్రాంతీయ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారి ప్రసాద్రావు, డిఎంహెచ్ఓ తిరుపతిరావు, కెజిహెచ్ ఆర్ఎంఓ శాస్త్రి, జివిఎంసి సిఎంఓ హేమంత్ కుమార్, ఎపిఐఐసి జడ్ఎం, విక్టోరియా హాస్పిటల్ సూపరింటెండెంట్, ఆయా హాస్పిటల్స్ యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

# స్మగ్లర్ల ఆట కట్టిస్తాం

భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని డీజీపీ సూచించారు.మత్తు పదార్థాల రవాణాను నిరోధించడానికి దక్షిణాది పోలీసులు పరస్పరం సహకరించుకోవాలని కోరారు. డ్రోన్లు, రిమోట్ సెన్సింగ్ డాటా ద్వారా గంజాయి పంటలను గుర్తించి ధ్వంసం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రాల మధ్య సమన్వయ చర్చల ద్వారా మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల రవాణాను నివారిస్తామని డీజీపీ గౌతమ్ సవాంగ్ తెలిపారు.

# ఉల్లి నిల్వలపై విజిలెన్స్ దాడులు

తడిసినదే వస్తున్నట్టు వ్యాపారులు తెలిపారు. ఇలాంటి పరిస్థితిని కొందరు వ్యాపారులు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. ధరలు పెంచి అమ్ముతున్నారు. రిటైల్ మార్కెట్‌లో కిలో ఉల్లిగడ్డ నాణ్యతను బట్టి 50 రూపాయల నుంచి 80 రూపాయల వరకు పలుకుతోంది. ఏపీ, తెలంగాణ రెండు రాష్ట్రాల్లోనూ ఉల్లిగడ్డ ధరలు అగ్గిమండుతోంది. ఈ నేపథ్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్‌అధికారులు పెద్దయెత్తున తనిఖీలు చేపట్టడంతో మార్కెట్ నుంచి మాయమైన ఉల్లిగడ్డ మెల్ల మెల్లగా బయటకు వస్తోంది.

# విశాఖ, కాకినాడ తీరంలో భారత్-అమెరికా సైనిక విన్యాసాలు

## 13 నుంచి 21 వరకు అబ్బురపరచనున్న సైనిక విన్యాసాలు

కాకినాడః సాగర తీరంలో అమెరికా-ఇండియా సంయుక్తంగా టైగర్ ట్రయాంఫ్ పేరుతో సైనిక విన్యాసాలు. విశాఖ, కాకినాడ తీరాల్లో ఈ నెల 13 నుంచి 21 వరకు అబ్బురపరచనున్న సైనిక విన్యాసాలు. అరుదైన సైనిక విన్యాసాలకు విశాఖ, కాకినాడ సాగర తీరం వేదిక కాబోతోంది.

ప్రపంచంలోనే తొలిసారిగా ఏపీలోని సాగర జలాల్లో.. అమెరికా, భారత్‌లు సైనిక విన్యాసాలు నిర్వహించేందుకు సిద్ధమయ్యాయి. ఈ నెల 13 నుంచి మొదలయ్యే ఈ విన్యాసాలు 8 రోజుల పాటు కొనసాగనున్నాయి. విశాఖలోని తూర్పు నౌకాదళం ఆధ్వర్యంలో విశాఖ, కాకినాడ తీరాల్లో విన్యాసాలు నిర్వహించనున్నారు. 500 మంది అమెరికన్ మెరైన్స్, సెయిలర్స్, ఎయిర్‌మెన్, భారత దేశపు త్రివిధ దళాలకు చెందిన 1,200 మంది ఈ విన్యాసాల్లో భాగస్వాములుకానున్నారు. అలాగే భారత్, యూఎస్ఎస్ జర్మన్ టౌన్ యుద్ధ నౌకలు ఈ విన్యాసాల్లో పాలు పంచుకోనున్నాయి.

టైగర్ ట్రయాంఫ్‌పేరుతో నిర్వహించే ఈ ప్రతిష్టాత్మక విన్యాసాలను ఇండో, పసిఫిక్ సాగర జలాల్లో శాంతియుత వాతావరణం నెలకొల్పడానికి ఉపయోగపడతాయని రక్షణరంగ నిపుణులు భావిస్తున్నారు.

ప్రపంచ దేశాలకు సవాల్ విసురుతున్న ఉగ్రవాదాన్ని అణిచివేసేందుకు, టెర్రరిస్టులను హెచ్చరిస్తూ.. ఇండో, అమెరికా ఆయుధ సంపత్తి ద్వారా సత్తా చాటేందుకు ఈ విన్యాసాలు నిర్వహిస్తున్నారు.

అంతేకాదు ఇంతకు ముందే భారత్, అమెరికాలు సంయుక్తంగా వివిధ దేశాలతో కలిసి యూఎస్‌ఏషియన్ ఉమ్మడి సైనిక విన్యాసాలు నిర్వహించాయి.

# అథ్లెటిక్స్ పోటీల్లో రాష్ట్ర స్థాయికి గురుకుల విద్యార్థుల ఎంపిక

నర్సీపట్నం: అథ్లెటిక్స్ పోటీల్లో నర్సీపట్నం మండలం పెదబొడ్డేపల్లి ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. పెందుర్తి జిల్లా పరిషత్ పాఠశాలలో జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు జరిగాయి.

సీనియర్స్ విభాగంలో 400 మీటర్ల పరుగు పందెంలో గురుకుల పాఠశాల 10వ తరగతి విద్యార్థి ఆర్.శేఖర్ ద్వితీయ స్థానం, షార్టుపుట్‌లో పదో తరగతి విద్యార్థి ఆర్. భరత్ బాబు ద్వితీయ స్థానం, డిస్క్‌త్రో, హైజంప్‌లో పాఠశాల పదో తరగతి విద్యార్థి బి.మనోజ్‌కుమార్‌కు ప్రథమ స్థానం, జూనియర్స్ విభాగంలో 800 మీటర్ల పరుగు పందెంలో పాఠశాల 9వతరగతి విద్యార్థి బి.సాయికుమార్ ద్వితీయ స్థానం, షార్టుపుట్‌లో 9వ తరగతి విద్యార్థి వి.మురళీ ప్రథమ స్థానం 100 మీటర్లు హైజంప్‌లో 9వ తరగతి విద్యార్థి బి.పవన్‌గణేష్‌కు ప్రథమ స్థానం లభించింది.

డిస్క్‌త్రోలో 8వ తరగతికి చెందిన విద్యార్థి కె.సాంబశివరావుకు ప్రదమ స్థానం, 400 మీటర్ల పరుగు పందెంలో 8వ తరగతి విద్యార్థి ఎస్.రామతేజ ద్వితీయ స్థానం సాధించారు. వీరంతా ఈ నెల 14 నుండి 17 వరకు గుంటూరు జిల్లా నరసారావుపేటలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు హాజరు కానున్నారు.

# విజయనగరం జిల్లా విస్తృతస్థాయి సమావేశం



విజయనగరం : విజయనగరం జిల్లా ఇన్చార్జి మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం విజయనగరం కలెక్టర్ ఆఫీస్‌లో జిల్లా విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మంత్రి బొత్స సత్యనారాయణ, డిప్యూటీ సీఎం పాముల పుష్ప శ్రీవాణి, విశాఖ పార్లమెంట్ సభ్యుడు ఎం వి వి సత్యనారాయణ, విజయనగరం పార్లమెంటు సభ్యుడు బెల్లం చంద్రశేఖర్, అరకు పార్లమెంటు సభ్యురాలు గొట్టేటి మాధవి మరియు విజయనగరం జిల్లా శాసన సభ్యులందరూ పాల్గొన్నారు.

# నేడు ఇగ్నో బి.ఎస్.సి. నర్సింగ్ ప్రవేశ పరీక్ష

విశాఖపట్నంః ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయం (ఇగ్నో) 2020 బి.ఎస్.సి. నర్సింగ్ కోర్సులో ప్రవేశాల నిమిత్తం ప్రవేశ పరీక్ష శనివారం, ఇగ్నో అధ్యయన కేంద్రం డా. ఎల్. బుల్లయ్య కాలేజ్, విశాఖపట్నం లో నిర్వహిస్తోంది. దేశవ్యాప్తంగా ఎంపిక చేయబడిన పరీక్షా కేంద్రాలలో ఈ ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుంది. దీనికి సంబంధించిన హాల్ టికెట్లను అభ్యర్థులు ఇగ్నో వెబ్ సైట్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చు. ప్రవేశ పరీక్ష ఉదయం 10. 00 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు జరుగుతుంది. అభ్యర్థులు ఉదయం 9. 00 గంటలకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాల్సి ఉంటుంది. మరిన్ని వివరాలకు ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని ఫో: 0891- 2511200/300/400 లలో సంప్రదించవచ్చు. పరీక్షల సక్రమంగా జరగడానికి ఇందిరా గాంధీ సార్వత్రిక విశ్వ విద్యాలయం అన్ని ఏర్పాట్లను చేసింది.

# ఘనంగా లక్ష తులసి అర్చన



చోడవరంః పట్టణంలోని కోపరేటివ్ కోలనీలో గల ఆపదహర శ్రీనివాస క్షేత్రంలో శ్రీ దేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామికి సామూహిక లక్ష తులసి పూజ, లక్ష కుంకుమార్చన కార్యక్రమాన్ని శుక్రవారం భక్తి, శ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. కార్తీక శుద్ధ ఏకాదశి సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు గుంటూరు శాంతారామాఛార్యులు, అర్చకులు వెంకట వాసు, ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ఋత్విక్కులు పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

గోవాడ వెంకటేశ్వర ఆలయంలో ...మండలంలోని గోవాడ షుగర్ ఫ్యాక్టరీ ఆవరణలో గల వేంకటేశ్వరస్వామిలాలయంలో ఏకాదశి పర్వదినం సందర్భంగా శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు గొడవర్తి తిరువెంగళాఛార్యులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానికులతో పాటు పరిసర గ్రామాలైన గోవాడ, అంభేరుపురం, గజపతినగరం గ్రామాలకు చెందిన మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వనదుర్గ ఆలయంలో ఘనంగా చండీ హోమం

అన్నవరంః తూర్పు గోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపై కొలువైయున్న వనదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం చండీ హోమము ఘనంగా నిర్వహించారు.ఉదయం 9 గం.లకు పండితులు విఘ్నేశ్వర పూజ, పుణ్యాహ వచనం, అమ్మవారికి మూల,మంత్ర జపములు,సప్తపతి పారాయణములు నిర్వహించారు.11 గం.లకు పూర్ణహుతి గావించారు.పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు కొండవీటి.సత్యనారాయణ ఆద్వర్యంలో చల్లపల్లి.ప్రసాద్ శర్మ,కొంపెల్ల.మూర్తి,కూచిబొట్ల.ప్రసాద్ మరియు వేదపండితులు,అర్చకులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఈవో వి.త్రినాధరావు,చైర్మెన్ ఐ.వి.రోహిత్, ఏఈవో ప్రసాద్,ఆలయ సిబ్బంది, భక్తులు,గ్రామస్థులు పాల్గొన్నారు.


**రక్షణ మంత్రిత్వ శాఖ**

**నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం**

**(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)**

**ఇ-టెండరు ప్రకటన**

కోటింగ్ నెం. **ఆర్‌పివైపి/ఎస్ఇఆర్/19-20/032**

1. విశాఖపట్నం, నావల్ డాక్‌యార్డు వద్ద ఎంవైయు డిపార్టుమెంటు యొక్క జెట్టి ఇఎల్ఎల్ క్రేన్లు. ఇ-ప్రొక్యూర్మెంట్ ద్వారా డిజిటల్ సీల్డ్ టెండర్లు ఎన్ఓఎస్ 08లో పెయింటింగ్ కోసం సేవలను తీసుకోవటానికి ఆహ్వానిస్తున్నారు.

2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: **WWW.DEFPROC.GOV.IN** నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద **రూ. 34,000/-**లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.

3. **ప్రి-బిడ్డు సమావేశం:** ఎమ్‌డిఎస్ విభాగము వద్ద 11 నవంబరు 19/1030 గం.లకు టెండర్లు వేయదలచు సంస్థలు ప్రి-బిడ్డు సమావేశానికి హాజరు కాగలరు. సమావేశమునకు హాజరు కానిచో సంస్థలు టెండరులో పాల్గొనేందుకు అనర్హులు.

4. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు **"ఎమ్‌వైపి"** అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి **23 నవంబరు 19 (1830 గం.లు)** లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**davp 10702/11/0190/1920** **డిజిఎమ్ (ఆర్‌పి)**


# దివ్యాంగుల భాగస్వామ్యంతోనే సాధికారత సాధ్యం




చోడవరం : దివ్యాంగులందరినీ సమాజంలో భాగస్వామ్యం చేసిన నాడే సాధికారత సాధ్యమవుతుందని చోడవరం ఆర్క్ స్వచ్ఛంధ సంస్థ వ్యవస్థాపకులు డి.ఎస్.ప్రసాద్ అన్నారు. పట్టణంలోని కొత్తూరు జంక్షన్ మెయిన్ స్కూల్ ఆవరణలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు, దివ్యాంగులకు శుక్రవారం రాష్ట్ర స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎం.ఈవో, పి.అచ్చుతరావు, రిటైర్డు అధ్యాపకులు దేముడు మాష్టారు పాల్గొని మాట్లాడుతూ దివ్యాంగులకు సేవలు అందించే మంచి అవకాశంగా తీసుకోవాలని, దివ్యాంగులకు భౌతిక అవసరాలు లేని సమాజంకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.

అనంతరం ప్రతిభ కనబరచిన విద్యార్దులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మి, పి.కామరాజు, వివిధ జిల్లాలకు చెందిన ప్రత్యేక ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు పతంజలి యోగా విద్యార్దులు



చోడవరంః ఈ నెల 9, 10 తేదీలలో కర్నూలు జిల్లా నంధ్యాలలో జరగబోయే రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు చోడవరం పతంజలి యోగా కేంద్రం విద్యార్దులు ముగ్గురు ఎంపికైనట్లు యోగా గురువు పుల్లేటి సతీష్ తెలిపారు. 8 నుంచి 14 ఏళ్ళ విభాగాలలో జంగమ సాయితేజ, వల్లభవఝుల సాత్విక్, గొంతిన లయవర్ధన్ ఎంపికయ్యారన్నారు. ఈ సందర్భంగా విద్యార్దులను చోడవరం పతంజలి యోగా ట్రస్ట్ ఛైర్మన్, ఎమ్మెల్యే ధర్మశ్రీ సోదరుడు పప్పల రమణమూర్తి విద్యార్దులను, యోగా గురువు సతీష్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# రెండవ దశ కంటి వెలుగు

ఎస్. రాయవరంః రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు రెండవ దశలో భాగంగా పాఠశాలలో విద్యార్థులకు సంపూర్ణ కంటి పరీక్షలు నిర్వహించాలి. స్థానిక శ్రీ చైతన్య స్కూల్లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. పాఠశాలలో మొదటి దశలో ప్రాథమికంగా 108 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. అందులో దృష్టిలోపం ఉన్న 46 మంది విద్యార్థులకు కంటి వెలుగు ఉచిత కళ్లజోడు మంజూరు చేసేందుకు నమోదు చేయడం జరిగిందని అన్నారు. నేత్ర వైద్యాధికారి మజ్జి గణపతి నేతృత్వంలో జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది వెంకట రమణ, చిన్నారావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సత్యవరంలో రేషన్ షాపు ప్రారంభం

ఎస్. రాయవరంః మండలంలోని సత్యవరంలో నూతనంగా మంజూరైన రేషన్ షాపును ఎంఎల్ఎ గొల్ల బాబూరావు ప్రారంభించారు. స్థానిక గౌరీదేవి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన ఈ షాపును ఎంఎల్ఏ గొల్ల బాబూరావు ప్రారంభించారు. రేషన్ కార్డు హోల్డర్లకు నిత్యావసర సరకులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మంజూరు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ సిహెచ్. రామారావు, వైఎస్ఆర్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు ధనిశెట్టి బాబూరావు, వంగలపూడి రామారావు, పన్నీరు బాబ్జీ, తోట సత్య కిరణ, గుంటూరు వెంకటేశ్వర రావు, గెడ్డమూరి సన్యాసిరావు, సికోలు కొండబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఎఆర్ సిలో ఆడ పులి మృతి

మధురవాడ, విశాఖపట్నం ఇందిరాగాంధీ జూలాజికల్ పార్క్ సమీపంలో గల జంతు సంరక్షణా కెంద్రంలో( సీత)అనే ఆడపులి ( 27)అనారోగ్యం తో శుక్రవారం ఉదయం మృతి చెందినట్టు జూ క్యూరేటర్ యశొదాబాయి ఒక ప్తకటనలో తెలిపారు, గతంలో బిబిఎం బయోలాజికల్ పార్క్ రాంచీ నుండి 2006 లొ విశాఖ జంతు సంరక్షణ కేంద్రానికి తీసుకు వచ్చి సంరక్షిస్తున్నట్లు తెలిపారు, అంతకు పూర్వం సామ్రాట్ సర్కస్ సంస్త నుంచి స్వాదీన పర్చుకుని తరువాత విశాఖకు తరలించారని అప్పటినుంచి ఇక్కడే సంరక్షితున్నామని బహుళ అవయవాలు పాడవడంతో మృతి చెందిందని క్యురేటర్ తెలిపారు.

## వెలుగు పథకం విఓఏలను తొలగిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను

# రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలి

విశాఖపట్నంః వెలుగు పథకంలో విఓఏలుగా 3 సంవత్సరాల సర్వీసు పూర్తయిన వారిని తొలగించాలని రాష్ట్ర ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని సిపిఎం విశాఖ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. ఈ ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించి, విఓఏలకు ఉపాధి భద్రత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఎం డిమాండ్ చేస్తున్నది.

విశాఖ జిలాల్లో సుమారు 2వేల మంది పైగా విఓఏలు గత 18 సంవత్సరాలుగా నుండి గ్రామ సమాఖ్యల అభివృద్ధికి కృషిచేస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్న సమయంలోను, గత ప్రభుత్వ హయాంలో కూడా విఓఏల ఉద్యోగాలకు భద్రత లేక అనేక ఆందోళనలు చేశారు. వైఎస్సార్‌సిపి అధికారంలోకి వచ్చిన తరువాత జరిగిన మంత్రివర్గ సమావేశం తేది : 30-05-2019 నాటికి ఎవరు ఏ ఉద్యోగంలో ఉంటే వారిని కొనసాగిస్తామని, ఏ ఒక్కరిని ఉద్యోగం నుండి తొలగించమని తీర్మానించింది.

కానీ, నేడు ఈ తీర్మానానికి భిన్నంగా 2012లో ఉమ్మడి రాష్ట్రంలో నాటి ప్రభుత్వం జారీ చేసిన విఓఏల తొలగింపు సర్క్యులర్ ను మరలా ఇప్పుడు విఓఏల తొలగింపు కోసం జారీ చేయడం సమంజసం కాదు.

కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ ఉత్తర్వులను ఉపసంహరించుకొని విఓఏలకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ ఆదేశాలు జారీ చేయాలని కోరుతున్నాము.

## అప్పన్నను దర్శించుకున్న త్రిదండి భక్త రాఘవస్వామి మహరాజ్



సింహాచలం: సింహాద్రిపై కొలువు తీరివున్న వరాహా లక్ష్మీనారసింహ స్వామివారిని త్రిదండి భక్త రాఘవ స్వామి మహారాజ్ ఇస్కాన్ శుక్రవారం శిష్య బృందం సమేతంగా శుక్రవారం దర్శించుకున్నారు. సింహగిరికి చేరుకున్న వీరికి అలయ ఏఈఓ పి రాంబాబు మేళతాళాలు మంగళ వాయిద్యాల నడుమ ఘనస్వాగతం పలకగా, అర్చక స్వాములు పూర్ణకుంభంతో ఆహ్వానం పలికారు. తొలుత కప్పస్తంభం ఆలింగనం చేసుకోగా స్వామివారికి తమ గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేయించారు. దర్శనాంతరం వేద పండితులు ఆశీర్వచనం పలికారు. అలయ సహాయ కార్యనిర్వాహణాధికారి స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఎపిటిఎఫ్ అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శిలుగా బొత్స , మోటూరు




అచ్యుతాపురం : మండల కేంద్రమైన అచ్యుతాపురం మోసయ్యపేట ఆదర్శ ప్రాథమిక పాఠశాల అవరణలో శుక్రవారం జరిగిన ఎపిటిఎఫ్ మండల శాఖ ఎన్నికలలో అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శిలుగా బొత్స వెంకటేశ్వరరావు ,మోటూరు త్రినాథ స్వామి ఎన్నికయ్యారు . ఉపాధ్యాయ పత్రికా సంపాదకులు శీలా జగన్నాధరావు ఎన్నికల అధికారిగా హాజరై నిర్వహించిన ఎన్నికలలో ఉపాద్యక్షులుగా మాచర్ల సరళాదేవి శ్రీనివాసరావు ,ఎలమంచిలి వెంకట సత్యనారయణ ,గాలి రమేష్ ,కార్యదర్శిలుగా పట్నాల నాగేశ్వరరావు ,మాసారపు నరసింగరావు ,పి గుప్త ,బేటా శంకరరావు ,బర్రె కవిత ఏకగ్రీవంగా ఎన్నికోబడ్డారు .అలాగే అడిట్ కమిటి కన్వీనర్ గా నక్కా అప్పలనాయుడు ,జిల్లా కౌన్సిలర్లు గా కూంద్రపు సత్యనారయణ , పాతిమా మోబిన్ బేగం ,ధర్మిరెడ్డి సత్యనారయణ,మల్ల బాపునాయుడు ,కొక్కిరిగెడ్డ శాస్త్రి ,పెంటకోట సత్యనారయణలను సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నికోబడ్డారు.

# విఎంఆర్డిఏ బాలల పోటీలకు భారీగా వచ్చిన విద్యార్థులు

- పిల్లల్లో పోటీతత్వాన్ని పెంచడానికే పలు పోటీలు
- విఎంఆర్డిఏ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస రావు



సిరిపురం: పిల్లల్లో పోటీ తత్వాన్ని, మానసిక ఉల్లాసాన్నీ పెంచడానికే పలు పోటీలను నిర్వహిస్తున్నామని విఎంఆర్డిఏ ఛైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస రావు తెలిపారు. విఎంఆర్డిఏ ఆధ్వర్యం లో బాలల ప్రాంగణం లో నిర్వహించిన పోటీలను శుక్రవారం ఛైర్మన్ ప్రారంభించారు. శుక్రవారం స్పెల్ బీ, క్విజ్, వక్తృత్వ పోటీలను నిర్వహించగ, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుండి పెద్ద సంఖ్య లో విద్యార్థులు పాల్గొన్నారు. పండిత్ జవాహరలాల్ నెహ్రూ చిత్ర పటానికి పూల మాలంకరణ గావించిన అనంతరం ఛైర్మన్ మాట్లాడుతూ ఇలాంటి పోటీల ద్వారా ఒకరి నుండి ఒకరు స్ఫూర్తి పొందడమే కాక పిల్లల ప్రతిభా పాఠవాలను వెలికి తీయవచ్చుననే అభిప్రాయంతో కమిషనర్ కోటేశ్వర రావు మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు. అనంతరం పిల్లలతో ముచ్చటిస్తూ వారికి కొన్ని ప్రశ్నలు వేస్తూ వారితో వుల్లాసంగా గడిపారు. ఈ పోటీలు జిల్లా విద్యాశాఖాధికారి లింగేశ్వర రెడ్డి పర్యవేక్షణ లో జరిగాయి. శనివారం జానపద, సెమీ క్లాసికల్ గ్రూప్ డాన్స్, డ్రాయింగ్, వ్యాసరచన పోటీలు జరుగుతాయని, ఇప్పటికే నమోదు చేసుకున్నవారు మాత్రమే హాజరు కావాలని మెట్రోపాలిటన్ కమిషనర్ పి. కోటేశ్వర రావు స్పష్టం చేశారు. ఈ పోటీలు ఉదయం 10 గంటలకు ప్రారంభం అవుతాయని, డాన్స్ అభ్యర్థులు మేకప్ లతో రావాలని అన్నారు. డ్రాయింగ్ జూనియర్స్, సీనియర్స్ కు డ్రాయింగ్ షీట్స్ సరఫరా చేయడం జరుగుతుందని, మిగిలిన మెటీరియల్ అభ్యర్థులు తెచ్చుకోవాలని అన్నారు.వ్యాస రచన పోటీలకు గాను పేపర్లు సరఫరా చేస్తామని, పెన్ను, పాడ్ తెచ్చుకోవాలని స్పష్టం చేశారు.

# నేడు క్షీరసాగరంలో స్వామి దర్శనం

మధురవాడ : మహా విశాఖ నాలుగో వార్డు పరిధి కొమ్మాది అన్నం రాజు నగర్ లో వేంచేసి ఉన్న శ్రీ అష్టలక్ష్మి ఆలయం లో కార్తీక మాస ఉత్సవాల్లో భాగంగా శనివారం క్షీరాబ్ది ద్వాదశి పర్వదిన సందర్భంగా ఉదయం 8 గంటల నుండి శ్రీ లక్ష్మి నారాయణ స్వామి వారి విశేష పూజలు క్షీరాభిషేకం నిర్వహించనున్నామని అనంతరం 10:40 నిమిషాల నుండి అభిషేకం చేసిన పాల మధ్యలో స్వామివారి విశేష దర్శనం భక్తులకు కనిపించనున్నామని సంవత్సరంలో ఒక్క సారి మాత్రమే ఈ అవకాశం వస్తుందని, కావున భక్తులందరూ ఈ విశేష దర్శనం చేసుకొని తరించాలని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధర్ స్వామీజీ తెలిపారు.

# గురుకుల విద్యార్థినులకు అభినందనలు




మధురవాడః మహా విశాఖ నాల్గవ వార్డు పరిధి ఆంధ్ర ప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ పాఠశాల మరియు కళాశాల విద్యార్థినులు కలకత్తాలోని బిస్వా బంగ్లా కన్వెన్సన్ సెంటర్ ఫర్ సైన్స్ సిటి యందు అయిదు రోజులు పాటు జరిగిన ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ పెస్టివల్2019 లో (శ్రీనివాస రామానుజన్) నామకరణంతో పాల్గొని వివిధ దేశాల శాస్త్ర వేత్తలు తో ముఖాముఖిగా గ పాల్గొని అనంతరం (స్కైవాచ్ ప్రోగ్రామ్) బయొస్కోప్ ద్వారా ఖగోళశాస్త్రంపై అవగాహనను కలిగి వైజ్ఞానిక పరంగా వివిద ప్రయోగాలులో పాలు పంచుకుని, విజ్ఞానాన్ని, మేధస్సును పెంపొందించుకుని అందరి మన్ననలు పొంది నాలుగు వేల ఖరీదైన బ్యాగులు, టి-షర్టులు, ప్రయోగాలకు ఉపయోగించే పరికరాలు, ప్రశంసాపత్రాలతో అయిదుగురు విద్యార్థినులు దిగ్విజయంగా తిరిగి వచ్చారు. ఇందుకు సహకరించిన విశాఖ పార్లమెంటు సభ్యుడు ఎంవివి సత్యనారాయణ ,గురుకుల పాఠశాలల కార్యదర్శి కల్నల్ వి రాములు, జిల్లా సమన్వయకర్త ఆర్డివి చంద్రశేఖర్‌లకు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ రూపావతితోపాటు అధ్యాపక బృందం, తోటి విద్యార్థినులు అభినందనలు తెలిపారు.

# విజయభాను

## సంపాదకీయం

### ముంచుకొస్తున్న ముప్పు

వాతావరణ మార్పును అరికట్టవలసిన అత్యవసర పరిస్థితి ఏర్పడ్డదంటూ 153 దేశాలకు చెం దిన 11,258 మంది శాస్త్రవేత్తలు హెచ్చరిక ప్రపంచవ్యాప్తంగా విధానకర్తలు మొదలుకొని సాధారణ పౌరుల వరకు అందరూ గమనించవలసినది. భూగోళతాపం పెరుగుడుపై శాస్త్రవేత్తలు పదేపదే హెచ్చరికలు చేస్తూనే ఉన్నారు. కానీ శాస్త్రవేత్తలు తాజా నివేదిక లో మానవాళికి ముంచుకొస్తున్న ముప్పు గురించి మరింత నిస్సందేహంగా వివరించారు. వేలాది మంది శాస్త్రవేత్తలు ఏకమై దీనిని వాతావరణ అత్యవసర (క్లయిమేట్ ఎమర్జెన్సీ) పరిస్థితిగా ప్రకటించడం ఇదే మొదటిసారి. మానవుల అనేక కార్యకలాపాల వల్ల గ్రీన్‌హౌజ్ వాయువులు ఇంకా పెరుగుతూనే ఉన్నాయని శాస్త్రవేత్తలు వివరించారు. వీటిని అరికట్టడం పెద్ద సవాలుగా మారింద ని గుర్తించారు. తక్షణం చేపట్టవలసిన ప్రధాన చర్యలను కూడా శాస్త్రవేత్తలు బయోసైన్స్ జర్నల్‌లో ప్రచురించిన తమ నివేదికలో వివరించడం విశేషం. మానవాళి ఉనికికి ప్రమాదం ఏర్పడ్డదని తెలిసిన తర్వాత కూడా అవే విధ్వంసకర విధానాలు కొనసాగుతున్నాయనేది శాస్త్రవేత్తల అత్యవసర హెచ్చరిక పరిశీలిస్తే అర్థమవుతుంది. జనాభా పెరుగుదల, అడవులు అంతరించడం, శిలాజ ఇంధనాల వాడకం మొదలైన మానవ కార్యకలాపాలు సాగుతూనే ఉన్నాయి. వాతావరణ మార్పును అరికట్టడానికి నిర్దిష్టమైన సూచనలు చేయడం శాస్త్రవేత్తల తాజా నివేదికలోని ప్రత్యేకత. ఇప్పటికైనా సమయం మిం చిపోలేదని ప్రజలు అప్రమత్తమైతే వాతావరణ మార్పును అరికట్టవచ్చునని శాస్త్రవేత్తలు తెలిపా రు. ఇందుకోసం విధానకర్తలు తీసుకోవలసిన ఆరు సూచనలు చేశారు. ఇందులో ప్రధానమైన వి జనాభా, ఆర్థిక విధానాలను మార్చుకోవడం. ఆర్థికాభివృద్ధి పేరిట కొద్దిమంది సంపదను పోగేసుకోవడమనే వికృత పోకడ ప్రపంచవ్యాప్తంగా పెరిగిపోయిన తరుణంలో శాస్త్రవేత్తల సూచన గమనార్హమైనది. ప్రకృతి వనరులను కొల్లగొట్టే విధంగా, జీడీపీ కొలమానాలతో, ఆర్థికాభివృద్ధి ఎంత సాధించామనే లక్ష్యాల స్థానంలో-ఆర్థిక అసమానతలు తొలిగించడమనేది ప్రాధాన్యం పొందాలని శాస్త్రవేత్తలు హితవు చెప్పారు. మాన వహక్కులకు ప్రాధాన్యం లభించాలని కూడా సూచించారు. మహిళలకు విద్యను అందించ డం ద్వారా వారి హక్కులను బలోపేతం చేయాలె. అందరికి కుటుంబ నియంత్రణ అందుబాటులోకి రావాలె. జనాభాను నియంత్రిస్తూ, ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలనేది శాస్త్రవేత్తల సందేశం. వాతావరణ మార్పులను అరికట్టే బాధ్యతను విధానకర్తలకే పరిమితం చేయకుండా ప్రతి మానవుడు తన జీవనసరళిని మార్చుకోవాలని శాస్త్రవేత్తలు సూచించారు. మాంసాహార వినియోగాన్ని తగ్గించాలని, శిలాజ ఇంధనాలను ఇక భూగర్భంలోనే ఉండనివ్వాలని, పరిశుద్ధ ఇంధనాన్ని వాడాలని శాస్త్రవేత్తలు సూచించారు. ప్రజలు కార్లలో, విమానాల్లో తిరుగడం మానివేయాలనీ, పర్యావరణ పరిరక్షణ ఉద్యమంలో భాగస్వాములు కావాలని శాస్త్రవేత్తలు సూచించారు. వాతావరణ మార్పు ప్రమాదం ఎదురవుతున్నదనేది ఇటీవల గుర్తించినది కాదు. నలభై ఏండ్ల కిందటనే శాస్త్రవేత్తలు ఈ ప్రమాదాన్ని పసిగట్టి హెచ్చరించారు. దాదాపు యాభై దేశాల శాస్త్రవేత్తలు జెనీవాలో సమావేశమై భూగోళ తాపం పెరుగుడు పెద్ద సమస్యగా మారబోతున్నదని చెప్పారు. దీన్ని ఎదుర్కొనే వ్యూహాలను రచించడంపై దృష్టిసారించారు. ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో కృషి సాగింది. ఈ క్రమంలో వాతావరణ మార్పుపై ప్రభుత్వాల ప్యానెల్ ఏర్పాటైంది. ప్రమాదం ముం చుకురావడానికి ముందే పరిష్కారం సాధించాలని శాస్త్రవేత్తలు భావించారు. కానీ ప్రపంచవ్యాప్తంగా కార్పొరేట్ సంస్థల లాభాలు ప్రాధాన్యం పొందాయి. శిలాజ ఇంధనాలను తగ్గించడమనేది సవాలుగా నిలిచింది. వాతావరణ మార్పును అరికట్టడం కన్నా ఆర్థికాభివృద్ధి ప్రధానమైపోయింది. దీంతో ఈ ప్రమాదాన్ని ముందుగానే ఎదుర్కోవాలనే శాస్త్రవేత్తల తపన ఆచరణ రూపం పొందలే కపోయింది. ఈ నలభై ఏండ్లలో శాస్త్రవేత్తలు తమ అధ్యయనాలు సాగిస్తూ హెచ్చరికలు చేస్తూనే ఉన్నారు. రోజులు గడిచేకొద్దీ వాతావరణ మార్పు ప్రమాదకరంగా మారిందనే సూచనలు మరింత బలంగా కనబడుతూ ఉన్నాయి. ఈ నలభై ఏండ్లలో వాతావరణ మార్పును అరికట్టడానికి దృఢమైన చర్యలు చేపట్టకపోవడం, భూతాపం పెరిగిపోతూనే ఉండటం అత్యంత బాధాకరం. భూగోళంపై మానవులు తమ ఉనికిని కోల్పోయే భయానక పరిస్థితికి కూడా పట్టింపులేకుండా వ్యవహరిస్తున్నారు. పరిస్థితుల్లో మార్పు రాకపోవడంతో ఈ హెచ్చరికలు చేస్తున్న శాస్త్రవేత్తల సంఖ్య పెరిగింది, వారి గొంతు కూడా మరింత తీవ్రమైంది. వారి పరిశోధనలు కూడా మరింత విస్తృతమయ్యాయి ఈ క్రమంలోనే వేలాదిమంది శాస్త్రవేత్తలు అత్యవసర పరిస్థితిని ప్రకటించారు. మానవులు ఇప్పటికైనా అప్రమత్తం కావాలె. భావితరాలను దృష్టిలో పెట్టుకొని భూగోళాన్ని నివాసయోగ్యంగా కాపాడుకోవాలె.

## ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంను ప్రవేశపెట్టే కార్యక్రమాన్ని హర్షం వ్యక్తం చేస్తున్నాము




విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.యస్. జగన్‌మోహన్ రెడ్డి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియా 1వ తరగతి నుండి 8వ తరగతి వరకు వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రవేశపెట్టడాన్ని హర్షం వ్యక్తం చేస్తూ వై.యస్.ఆర్. విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఆంధ్రవిశ్వవిద్యాలయం విద్యార్థినీ, విద్యార్థులంతా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు వై.యస్.జగన్‌మోహన్ రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేయటం జరిగింది. వై.యస్.ఆర్.సి.పి. విద్యార్థి విభాగం పార్లమెంట్ అధ్యక్షులు బి.కాంతారావు ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశంలోనే మొదటిసారిగా ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్లమాధ్యమాన్ని ప్రవేశపెట్టిన తొలిముఖ్యమంత్రిగా చరిత్రలో లిఖించబడతారు. ఈ జి.ఓ. ద్వారా రాష్ట్రంలోని యస్సీ, యస్టీ, బి.సి మైనార్టీ విద్యార్థినీ విద్యార్థులకు 1వ తరగతి నుండే ఆంగ్ల మాధ్యమాన్ని చేరువ చేయటం ద్వారా ప్రపంచీకరణను పల్లెలలోకి తీసుకువచ్చిన నవయువ వైతాళికుడు వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి . ప్రజల సంకల్ప పాదయాత్రలో ఇచ్చిన హామీని నెరవేరుస్తూ పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థినీ, విద్యార్థులు ధనికులకే సాధ్యమయ్యే ఇంగ్లీష్ మాధ్యమంలోని విద్యను వారి ఇంటి ముందుకే తీసుకువచ్చిన ఘనత మన ముఖ్యమంత్రి తెలుగు భాషకు ఏమాత్రం ప్రాధాన్యత తగ్గకుండా, ఇంగ్లీష్ మాధ్యమాన్ని ప్రవేశపెట్టడాన్ని వై.యస్.ఆర్.విద్యార్థి విభాగం స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేస్తూ వై.యస్.జగన్‌మోహన్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేయటం జరిగింది. ప్రతిపక్ష నాయకులు తెలుగు ప్రాధాన్యత తగ్గిపోతున్నది జగన్ గారి నిర్ణయం సరైనది కాదని అవాకులు చెవాకులు పెడుతున్న కుటిల రాజకీయ నాయకులారా ఖబడ్దార్, నీ పిల్లలు ఎక్కడ చదువుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులంతా బడుగు, బలహీన వర్గాల వారే, వీళు ఏమాత్రం ఆంగ్ల మాధ్యమంలో విద్యను అభ్యసించకూడదు. మీ పిల్లలు ఇంగ్లీష్ మాధ్యమంలో విద్యను చదివి ప్రపంచదేశాలలో ఉద్యోగాలు చెయ్యాలి, మిగతావారు ఇంకను బానిసలుగా బ్రతకాలన్నదే మీ ఉద్దేశం కాదా అని తస్మాత్ జాగ్రత్త. ప్రజలు మీ వేషాలు, పోకడలు నిశితంగా గమనిస్తున్నారు. తగిన సమయంలో దళిత, బడుగు, బలహీన వర్గాలు బుద్ధి చెప్పేరోజు దగ్గరలో ఉందని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఏ.యూ. అధ్యక్షుడు బి.మోహన్, రాష్ట్ర కార్యదర్శులు ఎమ్.కళ్యాణ్, బి.జోగారావు, విద్యార్థి నాయకులు సిహెచ్. క్రాంతికిరణ్, రంజిత్, అశీష్, వెంకటేష్, విజయ్, సాయి, లీలాకృష్ణ, నిషేక్ మరియు అధిక సంఖ్యలో విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం



అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల నందు శుక్రవారం విద్యార్థిని,విద్యార్థుల తల్లిదండ్రులు సమావేశం జరిగింది. ఈ సమావేశలో విద్యార్థుల క్రమ శిక్షణ,రాబోయే కాలంలో వర్తించ బోయే అమ్మ ఒడి100% హజరు గురించి చర్చించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ మండల అధ్యక్షుడు శెట్టిబత్తుల.కుమార్ రాజా,పేరెంట్స్ కమిటీ వైస్ చైర్ పర్సన్ లోవతల్లి హాజరైనారు.ముఖ్యంగా ప్రతీ తరగతి ఉపాధ్యాయులు పిల్లల ప్రగతి గురించి కులంకుసముగా చర్చించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రెడ్డి మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి ప్రగతి కోసం తల్లిదండ్రుల భాగస్వామ్యం కావాలని కోరారు.అలాగే కుమార్ రాజా మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి ప్రగతి కోసం,పాఠశాల అభివృద్ధి కోసం తల్లిదండ్రులు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రవి మాష్టారు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఇనుగంటి' వంశీయుల ప్రతిష్టకు భంగం కలిగించవద్దు - గ్రామస్థులు




అన్నవరం.... తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం సత్యగిరి కొండపై దాతలచే నిర్మించిన కళ్యాణ మండపం ప్రారంభ ఆహ్వాన పత్రికను దేవస్థానం వ్యవస్థాపక కుటుంబ సభ్యులు మరియు పాలక మండలి చైర్మెన్ ఐ.వి.రోహిత్ మరియు కార్యనిర్వహణాధికారి అయినటువంటి తమరి పేరు లేకుండా ముద్రించినట్లు వివిధ వార్తాపత్రికలలో వచ్చిన సమాచారం తెలుసుకొని శుక్రవారం అన్నవరం గ్రామస్థులు ఈవో వి.త్రినాధరావును కలసి సుమారు 128 సంవత్సరములు చరిత్ర కలిగిన అన్నవరం దేవస్థానం ఆలయంలో వ్యవస్థాపక దర్మకర్తలుగా ఇనుగంటి వంశీయులు వ్యవహరిస్తున్నారని, కావున ఇనుగంటి వంశీయుల కిర్తి,ప్రతిష్ఠలకు భంగం కలగకుండా చూడాలని గ్రామస్థులు కొండపల్లి, అప్పారావు,దడాల.సతీష్,బొబ్బిలి.వెంకన్న,యస్.రాము తదితరులు ఈవో త్రినాధరావును ఆయన కార్యాలయంలో కలసి ఒక వినతి పత్రాన్ని సమర్పించారు

## నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన వక్తృత్వ పోటీలు

శ్రీకాకుళం : యువతలో దేశభక్తితో కూడిన జాతి నిర్మాణం అనే భావన పెంపొందించుటకు భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు మరియు క్రీడలు మంత్రిత్వశాఖ నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం నెహ్రూ యువ కేంద్రం వద్ద వక్తృత్వ పోటీలు నిర్వహించినట్లు జిల్లా యూత్ కోఆర్డినేటర్ యస్. శివప్రసాద్ రెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న సెట్ సి.ఇ.ఓ జి. శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశ భక్తి జాతి నిర్మాణం అనే అంశంపై హిందీ, ఇంగ్లీసు భాషల్లో యువత 8 నిమిషాలు నుండి 10 నిమిషాలు లోపు మాట్లాడాలని అన్నారు. దీనివల్ల యువతలో నాయకత్వ లక్షణాలు, కమ్యూనికేషన్ స్కిల్స్ పెరుగుతాయని చెప్పారు.

## పేద విద్యార్థులకు టీచర్స్ హెల్ప్ గ్రూప్ స్కూల్ బేగ్స్

### గొడుగులు, పెన్నులు, పెన్సిల్స్ పంపిణీ



భీమునిపట్నం : టీచర్స్ హెల్ప్ గ్రూప్ సభ్యులు తల్లిదండ్రులు లేని ఆదారం లేని పేద విద్యార్దులకు శుక్రవారం స్థానిక క్రిష్ణాకోలనిలో స్కూల్ బేగ్స్ , గొడుగులు,పెన్నులు, పెన్సిల్ ,రంగు పెన్నులు ,మొదలగు అవసరమగు విద్యా సామాగ్రి అందజేశారు.

ఈ సందర్భంగా గ్రూపు సహో అద్యక్షులు మాజీ ఎంపిడిఓ మంత్రి ప్రగడ బాపిరాజు మాట్లాడుతూ ఈ విదంగా తల్లి దండ్రులు లేని ఆదారం లేని పేద విద్యార్దులకు ఇవ్వడం వారి చదువును ప్రోత్సాహించడం కోసం మేనని తెలిపారు.ఈ కార్యక్రమం లో సభ్యులు ఎస్ సుజాత కుమారి, ఎ.శ్రీనివాసరావు, శ్యామలాంబ, రమాదేవి, ముత్యాలరావు, రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యంబిబియస్ విద్యార్థి దుర్మరణం





సింథియా: తోటి స్నేహితులతో కలిసి విహారానికి బయలుదేరిని యం.బి.బి.యస్ చదువుతున్న విద్యార్థి శ్రీవిద్య(20) రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందింది. మల్కాపురం స్టేషన్ పరిధి మారుతి సర్కిల్ వద్ద శుక్రవారం తెల్లవారుజామున ఈ సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.... పారిశ్రామిక ప్రాంతం జీవీయంసీ 46వ వార్డు శ్రీహరిపురం శ్రీనివాసనగర్ ప్రాంతానికి చెందిన మొగలిపురి రవికుమార్ భార్య, కుమార్తె శ్రీవిద్య కుమారుడుతో కొన్నేళ్లుగా నివాసం ఉంటున్నారు. శ్రీవిద్య ఆంధ్రమెడికల్ కాలేజీలో యం.బి.బి.ఎస్ మూడవ సం.వ.చదువుకొంటుంది. అయితే శుక్రవారం తోటి స్నేహితులతో లంబసింగి విహారయాత్రకు బయలుదేరేందుకు ప్లాన్ చేసుకున్నారు. ఈ నేపద్యంలో మెడిసన్ చదువుతున్న 9మంది మిత్రులు గురువారం అర్ధరాత్రి కాన్వేంట్ జంక్షన్ నుంచి బయలు దేరారు. లావేటి సంతోష్ కుమార్ బైక్(ఎపి30ఏఆర్ 4055) వెనుక శ్రీవిద్య కూర్చుంది. మార్గమద్యలో పెట్రోపార్క్‌వద్ద బైక్ అదుపు తప్పడంతో ప్రమాదం చోటు చేసుకుంది. దీంతో వెనుక కూర్చున్న శ్రీవిద్య తూలి రోడ్డుమీద పడగా వెనుకనుంచి వస్తున్న లారీ (ఎపి31టి.హెచ్4448) నెంబర్ గల లారీ శ్రీవిద్య తలమీదుగా వెళ్ళగా తలకు తీవ్రగాయాలు అవడంతో శ్రీవిద్య అక్కడికక్కడే మృతిచెందింది. ఈ సంఘటన చూసిన తోటి విద్యార్థులు కన్నీరు పర్వంతమైయ్యారు. విషయం తెలుసుకున్న మల్కాపురం సి.ఐ. పివిబి ఉదయ్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## గోటబాయ విజయాన్ని కాంక్షిస్తూ నగరంలో ముందస్తు ఉత్సవాలు

విశాఖపట్నం : చిరునవ్వుల దేశంగా ప్రసిద్ధికెక్కిన శ్రీలంకకు ఈనెల 16న ఎన్నికల తరువాత ఈ చిరునవ్వులు వెనక్కి వచ్చేందుకు ఎక్కువ అవకాశాలున్నాయని, గోటబాయ రాజపక్సే ఈసారి అధ్యక్షునిగా నిలిచేందుకు ఎక్కువ అవకాశాలు కనబడుతున్నాయని తమిళనాడుకు చెందిన హిందువులు, ముస్లిం నాయకులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం నగరంలోని ఓ హోటల్ లో జరిగిన ముందస్తు ఉత్సవ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ వ్యతిరేక ఓట్లతో పాటూ గోటబాయ ఎక్కువ మంది ఓటర్ల నమ్మకాన్ని కూడా ఆయన చూరగొన్నారన్నారు. ఆసక్తికరంగా సింహాళీయులుతో పాటూ అక్కడ మైనారిటీలు (తమిళ హిందువులు, ముస్లిములు) కూడా ఈయన అభ్యర్థిత్వం సమర్థిస్తున్నాయన్నారు. విజన్ ఫర్ యాక్షన్ అంటూ ఆయన చేస్తున్న ప్రచారం దీనికి తోడ్పడుతుందన్నారు.

### విజయవాడలో జరుగు బిజెపి సభను

## విజయవంతం చేయాలి

### బిజెపి కన్వీనర్ రాజాన సన్యాసినాయుడు



అచ్యుతాపురం : ఈ నెల 10 వ తేదిన బిజెపి ఆధ్వర్యంలో విజయవాడలో జరుగు సభను విజయవంతం చేయాలని యలమంచిలి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ రాజాన సన్యాసినాయుడు అన్నారు . శుక్రవారం స్థానిక పార్టీ కార్యలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు . బిజెపి జాతీయ కార్యనిర్వహక అధ్యక్షులు జె పి నడ్డా హాజరగు సభకు నియోజకవర్గంలోని నాయకులు ,కార్యకర్తలు ,ప్రజలు తరలి రావాలని కోరారు .ఈ కార్యక్రమంలో కిసాన్ రాష్ట మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంతిన భక్త సాయిరాం ,రాజాన రాజు , మేరుగు కాసుబాబు , పప్పు ఈశ్వరరావు ,దేశంశెట్టి కాసుబాబు ,పల్లి రాజాబాబు ,హనుమంతురావు ,కారే రాముడు ,ఉమ్మడి బాస్కరరావు, పెట్ల సత్యారావు తదితరులు పాల్గొన్నారు .

## ఇరిగేషన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

### రాష్ట్ర రహదారులు, భవనాల శాఖామాత్యులు ధర్మాన కృష్ణదాస్

శ్రీకాకుళం: ఇరిగేషన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖామాత్యులు ధర్మాన క్రిష్ణ దాస్ జలవనరుల శాఖ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ వారి సమావేశ మందిరంలో జిల్లాలోని జలవనరుల పనులపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, జిల్లాలో వ్యవసాయానికి 7.62 ఎకరాల భూమికి నీటి పారుదల అవసరమన్నారు. ప్రభుత్వం అత్యంత నీటిపారుదల, వ్యవసాయ రంగాలకు అత్యధిక ప్రాధాన్యత నిస్తున్నదని తెలిపారు. జాప్యం జరిగితే ఖర్చులు పెరుగుతాయని, నిర్దేశించిన సమయంలో పనులు పూర్తి చేయాలని సూచించారు. ఆయకట్టు పనులను పూర్తి చేయాలని, పునరావాస కాలనీలలో మౌళిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. పునరావాస కాలనీలలో పనులకు ఇసుక కేటాయిస్తామని చెప్పారు. పనులు జాప్యం జరిగితే రైతులు నష్టపోతారని, నిధులుతీసుకురావడానికి కృషి చేయనున్నామని తెలిపారు ప్రభుత్వానికి, జిల్లాకు ప్రయోజనకరంగా పనిచేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. మేజర్ ఇరిగేషన్, మైనర్ ఇరిగేషన్ పనులు, భూసేకరణ పనులు, పునరావాస కాలనీల పరిస్థితులపై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు బి.ఆర్.ఆర్.వంశధార ప్రాజెక్టు ఫేజ్-2, స్టేజ్-2 పనులు, ఆఫ్ షోర్ రిజర్వాయర్ పనులు, వంశధార, నాగావళి నదుల అనుసంధానం, ప్యాకేజీ 87,88 మరియూ హిరమండలం రిజర్వాయరు పనులు 80 శాతం పూర్తి కాబడినట్లు అధికారులు తెలిపారు. 2020, జూన్ నెలాఖరునాటికి బ్యాలన్స్ పనులను పూర్తి చేయాలని, మంత్రివర్యులు ఆదేశించారు. ఆఫ్ షోర్ రిజర్వాయరు పనులకు కొత్త టెండర్లను పిలిచి, త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు. అనంతరం వంశధార కరకట్టల పనుల నిమిత్తం రూ.155 కోట్లు మంజూరు కాబడినదని, వంశధార ప్యాకేజీ 25 శాతం కన్నా తక్కువ పనులు జరిగినందున ప్రభుత్వం వద్ద రివ్యూలో వున్నదని, నాగావళి పనులు పురోగతిలో వున్నట్లు ఇంజనీరింగ్ అధికారి తెలపారు. పాత కాలువ ఆధునికీకరణ నిమిత్తం రూ. 170 కోట్లు మంజూరైనదని, పనులు ప్రారంభించడం జరిగిందని, నారాయణపురం ఆయకట్టు నిమిత్తం రూ. 112 కోట్లు మంజూరయ్యాయని ఈ పనులు కూడా ప్రభుత్వం వద్ద రివ్యూలో వున్నాయని వివరించారు. మడ్డువలస కొత్తఆయకట్టు స్థిరీకరణ నిమిత్తం రూ.4 కోట్లు మంజూరు కాగా, భూసేకరణ చెల్లింపులు పెండింగ్ వున్నాయని ఎస్.ఇ. వివరించారు. మహేంద్రతనయ ఆఫ్ షోర్ రిజర్వాయరు పనులు , ఆర్.అండ్.ఆర్. కాలనీ పనులపై మాట్లాడుతూ, రహదారులు, నీటి సరఫరా, వీధి లైట్లు త్వరితగతిన ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. పంచాయితీ భవనాలు, పాఠశాల, అంగన్వాడీ భనవాలను మొదటి ప్రాధాన్యతగా పూర్తి చేయాలన్నారు. ఆర్.డబ్ల్యు.ఎస్. వాటర్ హెడ్ ట్యాంకులు, ఎలక్ట్రిఫికేషన్ పనులపై శ్రద్ధ వహించాలన్నారు. ఇ.డబ్ల్యు.ఐ.డిసి. తమ పరిధిలోగల పునరావాస కోలనీలలో చేపడుతున్న పనులను వివరించారు.

## 9వ తేదీన రైతు భరోసాపై స్పెషల్ స్పందన కార్యక్రమం

### నర్సీపట్నం తహశీల్దార్ శ్రీనివాస్



నర్సీపట్నం: ఈ నెల 9వ తేదీన శనివారం రైతు భరోసాపై ప్రత్యేక స్పందన కార్యక్రమాన్ని తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు నర్సీపట్నం తహశీల్దార్ ఎం.ఎ.శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం తహశీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలు, వ్యవసాయశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నవరత్నాల్లో భాగంగా వైయస్సార్ రైతు భరోసా పథకానికి సంబంధించి అర్హులైన రైతులందరికీ పథకాన్ని అందించే విధంగా చర్యలు తీసుకునేందుకు ఈ కార్యక్రమమన్నారు. ప్రజాసాధికార సర్వేలో పేరు లేకపోయినా, వెబ్‌ల్యాండ్‌లో నంబర్లు సరిగ్గా లేకపోవడం, పట్టాదారు పాసు పుస్తకంలో ఉన్న బ్యాంకు ఖాతాలో ఆధార్ సీడింగ్ కాకపోవడం, ఇతర కారణాల చేత పేర్లు నమోదు కాని వారు నమోదు చేసుకోవడానికి దరఖాస్తులు అందజేయాలని సూచించారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

**IN THE HONOURABLE COURT OF THE PRINICIPAL JUNIOR CIVIL JUDGE AT VIZIANAGARAM**
**O.S. 157/2019**

**Between**
**Tallapudi Gopala Rao ... plaintiff**
**And:**
**Vanamoju Srinivasa Rao ...defendant**

**Defendant/ respondent:**
**Vanamoju Srinivasa Rao S/o.Appalacharyulu, Hindu, aged 30 years, residing at D.No.2-13. Opposite Bheemasingi Sugar Factory, Kumaram Agraharam village, Jami mandal, Vizianagaram Dist.**

**NOTICE**

Please take notice that the above suit stands posted to **29-11-2019** for the notice of the defendant/respondent of you. You should appear in person or through an advocate at **10-30 AM** on the above said date in the above court. If you fail to appear on the said date the above mater will be decided ex-party.

**A Harish,**
**R.Ramakrishna,**
**Advocates**
**Vizianagaram**
**Ph. 9490682844.**

**IN THE HONORABLE COURT OF THE FAMILY COURT CUM V ADDITIONAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM.**
**EA 68/2017 IN OP 44/2011**

**BETWEEN:**
**Smt. Rednam Saroja, W/o RVN Sai Gurunadh Hindu, aged 47 years, residing at D.No.10-12-5, Rednam Gardens, Visakhapatnam. ...Petitioner/DHr**
**AND:**
**Sri Rednam Raja Venkata Naga Sai Gurunadh, S/o late Dharma Rao, Hindu, aged 59 years, residing at D.No.10-12-5/2, Rednam Gardens, Jail Road, Visakhapatnam ...Respondent/J.Dr**

**To Respondent:**
**1.Sri Rednam Raja Venkata Naga Sai Gurunadh, S/o late Dharma Rao, Hindu, aged 59 years, residing at D.No. 10-12-5/2. Rednam Gardens, Jail Road. Visakhapatnam.**

**NOTICE**

Please take notice that the above petition stands posted to **25/11/2019** for the appearance in the above matter. You are required to appear before the Honorable Court on that day by **10.30 AM,** in person or through Counsel failing which the matter will be decided exparte in your absence.

**V.RAMESH**
**N.VENKATA RAMANA**
**Advocates**
**Visakhapatnam.**

**IN THE HONOURABLE COURT OF THE IIIrd ADDL.JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM.**
**O.S. 23/2019**

**Between:**
**M/s. Lakshmi Finance, Rep.by its Special Power of Attorney Holder, Kondra Ananad ...Plaintiff**
**And:**
**Acoustic Vision Associates (OPC) Private Limited, Rep.by Mudunuru Anil Verma & 2 others ... Defendants**

**NOTICE**

**To,**
**D-1. Acoustic Vision Associates (OPC) Private Limited, Rep.by Mudunuru Anil Verma, S/o Lakshmi Ganapati Raju, Hindu, aged 39 years, Flat No.304, H.No.47-9-3, Satyam Plaza, Dwarakanagar, 3rd Line, Visakhapatnam-530016.**
**D-2. Mudunuru Suneeth Varma S/o Lakshmi Ganapati Raju, Hindu, aged 38 years, Flat No.301, Plot No.7-145/1/18, Sai Venkata Harshita Nivas, Revallapalem, Madhurawada, Visakhapatnam-530048**
**D-3. Mudunuru Lakshmi, W/o Lakshmi Ganapati Raju, Hindu, aged 58 years, Flat No.301, Plot No.7-145/1/18, Sai Venkata Harshita Nivas, Revallapalem, Madhurawada, Visakhapatnam-530048.**

Please take notice that the above named plaintiff has instituted theabove suit against you. You are hereby summoned toappear in the above court in person or through a pleaderduly instructed, and the matter stands posted to **09-12-2019 at 10.30 AM** for your appearance, in default of your appearance on that day the suit will be heard and determined in your absence basing on the material available in the Court.

**TULALA VENKATESWARA RAO,**
**KURUMUJI KOTESWARA RAO,**
**ADVOCATES,**
**CELL No : 9985747149**

## నేడు రైతు భరోసాపై స్పందన

చీడికాడ : రైతు భరోసా సమస్యలపై అర్జీలు స్వీకరించేందుకు ఈనెల 9వతేదీన స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేకంగా స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ మహేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు రైతు భరోసా అందని వారికి సంబంధిత డాక్యుమెంట్లతో వచ్చి స్పందన అర్జీ ఇవ్వాలన్నారు. అర్హులందరికీ ప్రభుత్వ సాయం అందాలన్న లక్ష్యంతో తానే ప్రత్యేకంగా స్పందన నిర్వహిస్తున్నామన్నారు.

## మాతృభాషలోనే విద్యాబోధన నిర్వహించాలి

భీమునిపట్నం: మాతృభాషలోనే విద్యాబోధన నిర్వహించాలనీ ఎబివిపి జిల్లా కన్వీనర్ లొడగల అచ్చిబాబు అన్నారు. స్థానిక కేంబ్రిడ్జ్ పాఠశాలలో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలో 1 నుంచి 8 వరకు తెలుగు మీడియం ను ఎత్తివేస్తూ జివో ను తీసుకుని రావడం దారుణమని అన్నారు. దీనిని ఎబివిపి ఖండిస్తుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తీసుకుని వస్తున్న నూతన విధానం లో కూడా మాతృభాషకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని, మన ప్రక్క రాష్ట్రాలలో వాళ్ల మాతృ భాషను గౌరవిస్తుంటే మనం మాత్రం మన భాషను తీసివేయడం సమంజసమేనా అని ప్రశ్నించారు. కనీసం తెలుగు యూనివర్సిటీ లేకుండా తెలుగు అకాడమీ చైర్ పర్సన్ గా లక్ష్మీ పార్వతి ఉండడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేసారు. రాష్ట్ర ప్రభుత్వం తెలుగు మీడియం ను ఎత్తి వేస్తూ ప్రకటించిన జిఓ ను వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో ఎబివిపి రాష్ట్రంలో ఉన్న కవులను, అభిమానులను,తెలుగు ప్రజలను కలుపుకొని అన్ని జిల్లా కేంద్రాలలో ఉద్యమాలు చేయడానికి సిద్ధంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో సభ్యులు రాము, ఎం.ఎస్. నారాయణ, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 12న ఏజెన్సీ బంద్‌ను విజయవంతం చేయండి


ఏజెన్సీ బంద్ గోడపత్రిక ఆవిష్కరిస్తున్న గిరిజన సంఘం నాయకులు

అనంతగిరి : హుకుంపేట మండలం అనంతగిరిలో ఈనెల 12వతేదీన జరిగే ఏజెన్సీ బంద్‌ను విజయవంతం చేయాలని హుకుంపేట గిరిజన సంఘం నాయకులు పత్రికలు ద్వారా గిరిజన ప్రజలకు తెలియ జేశారు. పోడు భూములకు పట్టాలు వెంటనే ఇవ్వాలని, ఏజెన్సీ అటవీపై గిరిజనులకే అధికారం ఉండాలని, రైతు భరోసా డబ్బులు ఇవ్వాలని ఈ నెల 12(మంగళవారం) ఏజెన్సీ బంద్ జరుగుతుంది. కావున రైతులు, యూత్ బంద్‌కు హుకుంపేటకు వచ్చి పాల్గొవాలని పత్రికల ద్వారా కోరడమైనది.

**- గిరిజన సంఘం నాయకులు సెల్ నెంబర్లు**

లక్ష్మణ్ రావు-9347743335, కృష్ణారావు-9494710564-కిల్లో రామారావు-9347537317, ఎస్.కొండలరావు-9490837104, రైతులు, ప్రజలు, యూత్ సంప్రదించండి.

## విఓఏల కాలపరిమితి సర్క్యులర్‌ను ప్రభుత్వం ఉపసంహరించాలంటూ ఎమ్మెల్యే కార్యాలయం వద్ద నిరసన

చోడవరం : రాష్ట్ర ప్రభుత్వం విఓఏల కాలపరిమితిపై జారీ చేసిన సర్క్యులర్ తక్షనం ఉపసంహరించుకోవాలని కోరుతూ చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ కార్యాలయం వద్ద మండల(వెలుగు) విఓఏలు శుక్రవారం సాయంత్రం నిరసన తెలిపారు. ఏళ్ల తరబడి పనిచేస్తున్న (వెలుగు) విఓఏలను కొనసాగించాలన్నారు. ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీ అమలు చేసి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విఓఏల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు సి.హెచ్.మాలతి, జి.డి.వరలక్ష్మి, వివిధ గ్రామాలకు చెందిన విఓఏలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద టీడీపీ కార్యకర్తకు అండగా ఎమ్మెల్యే వాసుపల్లి



"విశాఖపట్నం : నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండేలా వినూత్న మైన లిడయల్ యువర్ ఎమ్మెల్యే, ప్రజాదర్బార్‌లి వంటి ప్రోగ్రామ్స్ ను సమస్య తక్షణమే పరిష్కారాలకోసం ఏర్పాటు చేస్తున్న ప్రోగ్రామ్ ద్వారా ఒక నిరుపేద ముస్లిమ్ కార్యకర్త మహమ్మద్ నాసిఫ్, ఆపదలో ఉన్నానని తన కుటుంబ సభ్యులు ఎవరు సహాయం చేయలేదని పై ప్రోగ్రామ్స్ ద్వారా ఎమ్మెల్యే దృష్టి కి రాగానే పిలిపించి యోగక్షేమాలు అడిగి సంబంధిత అధి కారులతో మాట్లాడి ఎటువంటి ఇబ్బంది లేకుండా చేయటమే కాకుండా తక్షణమే రూ.25,000/- లను అందించిన కారణంగా శుక్రవారం ముస్లిమ్ ప్రజా దర్బార్ లో ముస్లిమ్ నాయకుల సమ క్షంలో పేదల పాలిట పెన్నిధి లివిశాఖ దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్‌ని శాలువా, పుష్ప గుచ్ఛం తో ఘనంగా సన్మానించారు. మరియు జీవితాంతం టీడీపీ పార్టీకి, ఎమ్మెల్యేకి రుణపడి ఉంటానని పార్టీ బలోపేతానికి కష్టపడి పనిచేస్తామని ముస్లిమ్ నాయకులు సభపక్షంగా తెలియజేశారు.

# కలెక్టర్ కార్యాలయంలో నీటి పారుదల శాఖపై సమీక్షా సమావేశం



శ్రీకాకుళం : కలెక్టర్ కార్యాలయంలో మంత్రి ధర్మాన కృష్ణదాస్ నీటి పారుదల శాఖపై సమీక్ష నిర్వహించారు. ఈ సంద ర్భంగా మంత్రి క్రిష్ణదాస్ మాట్లా డుతూ జలవనరులకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిర్దేశించిన సమయంలో పనులు పూర్తి చేయాలి. జాప్యం జరిగితే ఖర్చులు పెరుగుతాయి. వ్యవసాయానికి 7.62 లక్షల ఎకరాల భూమికి నీటి పారుదల అవసరంనిధులు తీసుకురావడానికి కృషిపనులు జాప్యం జరిగితే రైతులు నష్టపోతారు.పునరావాస కాలనీలలో మౌళిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. పునరావాస కాలనీలలో పనులకు ఇసుక కేటాయిస్తాం. ప్రభుత్వానికి, జిల్లాకు ప్రయోజనకరంగా పనిచేయాలి. జిల్లా కలెక్టర్ నివాస్ మాట్లాడుతూ పునరావాస కాలనీలలో పనులు త్వరగా పూర్తి చేయాలి.

తోటపల్లి పాత రెగ్యులేటరీ పనులు పూర్తి చేయాలి. ఇడబ్లుఐడిసి ఇఇ కె. భాస్కరరావు తమ పరిధిలో పునరావాస కాలనీలలో చేపడుతున్న పనులను వివరించారు.

# మెట్టపాలెంలో గల డ్రైనేజీని శుభ్రం చేయండి



**అధికారులతో గ్రామంలో పర్యటించిన వైసీపీ శ్రేణులు**

పరవాడ : పరవాడ మండలము నాయుడు పాలెం పంచాయితీ పరిధిలో గలమెట్టపాలెం గ్రామంలోగల కాలువలోను శుభ్రము చేసి డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరిచాలనీ మాజీఎంపిటిసి సభ్యులు కూండ్రపు సీతారామయ్య,కూండ్రపు మదు పంచాయితీ కార్యదర్శిని కోరారు.శుక్రవారము మెట్టపాలెం గ్రామాన్ని పంచాయితీ కార్యదర్శిరమేష్ తోపాటు గ్రామంలో గల వైసీపీ శ్రేణులు పర్యటించారు. మురికికాలువల్లోగల డ్రైనేజిను పరిశీ లించారు. అనంతరము పంచాయితీ సిబ్బంది మాట్లడుతూ త్వరలోనే మురికికాలువల్లోగల చెత్త, చెదారాలును జెసిబి యంత్రముతో శుభ్రముచేసి కాలువను వెడల్పుచేసిడ్రైనేజి వ్యవస్థను మెరుగుపరిస్తామనీ హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో కూండ్రపు నానాజీ మరియు పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అవంతీ కళాశాలలో అధ్యాపక జ్ఞాన అభివృద్ధి సదస్సు



భీమునిపట్నం : తగరపువలస అవంతీ కళాశాలలో శుక్రవారం ఐదు రోజులు పాటు జరిగే అద్యాపక జ్ఞాన అభివృద్ధి సదస్సు ( ఎఫ్ డి పి) ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగం ఆధ్వర్యంలో ప్రారంభించారు. మొదటిరోజు ప్రొఫెసేర్ కె మురళీకృష్ణ (అనిట్స్) చే రిసెర్చ్ మెథడాలాజీ మరియు రిసెర్చ్ ఇన్ సిగ్నల్ ప్రోసెసింగ్ మీద ప్రసం గించారు. అదేవిదంగా పరిశోదన మరియు పరిశోదన ఎంపిక ,ప్రాముఖ్యత ,పరిశోధన సాదించే పద్ధతి విదానం గురించి ప్రసం గించారు. అలాగే ఎలక్ట్రానిక్స్ సిమ్ సాఫ్ట్ వేర్ టూర్ గురించి కె అదినాష్ కుమార్ విశదీకరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం ఎం.ప్రియాంక, ఐ శ్రావణ్ కుమార్, కళాశాల ప్రిన్స్ పాల్ డాక్టర్ ఎస్ ఎన్.వి.గణేష్, డైరక్టర్ హెచ్ ఆర్ ఎ.చంద్రశేఖర్, ఎస్ రాఘవరావు, హెచ్‌ఓడి లు, వివిధ కళాశాల అద్యాపకులు, ఎ ఓ వై. శ్రావణ్ కుమార్ తదీతరులు పాల్గొన్నారు.

## వడ్డాది గిరిజాంబగిరికి భక్తుల తాకిడి

చీడికాడ : కార్తీక మాసోత్సవాలలో తొలి ఏకాదశి కావడంతో దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఇటు శివాలయాలు, వెంకటేశ్వరస్వామి ఆలయాలలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. వెంకటేశ్వరస్వామి ఆలయానికి వేకువజాము నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులు గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. పూజలతో గ్రామాలలో ఆధ్యాత్మికత వెల్లివిరిసింది. మల్లిఖార్జునస్వామి, రామలింగేశ్వరాలయాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

## 9న వైఎస్సార్ రైతు భరోసాపై స్పందన

**తహశీల్దార్ కె.రమాదేవి**

సబ్బవరం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వైఎస్సార్ రైతు భరోసాపై ఈ నెల 9వ తేదీ రెండవ శనివారం మండల రెవెన్యూ కార్యాలయం వద్ద ప్రత్యేక స్పందన కార్యక్రమం నిర్వహించనున్నట్లు స్థానిక తహశీల్ధార్ కె.రమాదేవి విలేకర్లకు తెలిపారు. శనివారం ఉదయం 10 గంటల నుండి ప్రత్యేక గ్రీవెన్స్ ద్వారా ఆధార్ పీడింగ్ నమోదుల్లో తప్పొప్పుల సవరణ, ప్రజా సాదికార సర్వే, బ్యాంకు అకౌంట్ ఎంట్రీ తదితర సమస్యలపై వ్యవసాయ అధికారులతో కలిసి దరఖాస్తులు స్వీకరించి అదే రోజున పరిష్కరించడం జరుగుతుందన్నారు. కావున ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగ పరచుకోవాలని కోరారు.



**గ్రేటర్ విశాఖ 19వ వార్డులో జోనల్ కమిషనర్-3 ఆధ్వర్యంలో పర్యటన జరిగింది. సంతోషిమాత కాలనీ, రామ్‌నగర్, నెహ్రూనగర్, ఫీల్డ్ విజిట్‌లో ఓపెన్ సైట్లు, కాలవలు, తడిచెత్త, పొడిచెత్త సేకరణ మరియు మలేరియా ఎక్సైజ్ స్పెషల్ ఆఫీసర్స్ ఏపీడీ నాగమణి, టౌన్ ప్లానింగ్ ఏసీపీ బిఎల్ఓ ఏఇ, వాటర్ సప్లయ్ ఏఇ మరియు వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎస్.శ్రీనివాస్, పిహెచ్ మేస్త్రీ అప్పలరాజు మరియు మలేరియా సిబ్బంది జివిఎంసి అధికారులు పాల్గొన్నారు.**

## మూల్యాంకన కేంద్రాలను పరిశీలించిన రిజిస్ట్రార్

**ఫలితాలు వేగవంతం చేయడానికి ప్రత్యేక ప్రణాళిక**


మూల్యాంక కేంద్రాన్ని పరిశీలిస్తున్న రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్

ఆంధ్రాయూనివర్శిటీ : ఆంధ్రవిశ్వవిద్యాలయం డిగ్రీ ప్రశ్నాపత్రాల మూల్యాంకన కేంద్రాలను ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ తనిఖీ చేశారు.

యూజీ పరీక్షల డీన్ ఆచార్య డి.వి.ఆర్ మూర్తితో కలసి మూల్యాంకన కేంద్రాలను పరిశీలించారు. పరీక్షల మూల్యాంకనం జరుగుతున్న విధానాన్ని గమనించారు. ఫలితాలు వేగవంతం చేయడానికి అనుసరించాల్సిన విధానాన్ని అధికారులకు సూచించారు.

## మాధవనగరంలో తాటాకిల్లు దగ్ధం

నాతవరం : నాతవరం మండలం మాధవనగరం గ్రామంలో గురువారం రాత్రి తాటాకు ఇల్లు అగ్నికి ఆహుతైంది. గ్రామానికి చెందిన గుడివాడ చిన్నబ్బాయి భార్య ఇంటిలో రాత్రి వంట చేస్తుండగా ఇంటికి మంటలు వ్యాపించాయి. దీంతో ఇల్లు పూర్తిగా కాలిపోయాయి. కట్టుబట్టలతో కుటుంబ సభ్యులు బయటపడ్డారు.

## ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమి ఛైర్మన్‌గా శ్రీనాథ్ దేవిరెడ్డి



విశాఖసిటీ : ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమి ఛైర్మన్‌గా శ్రీనాథ్ దేవిరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం శుక్రవారం ఉత్త ర్వులు జారీ చేసింది. జర్నలిజం వృత్తిలో అపార అనుభవం ఉన్న శ్రీనాథ్ వైఎస్సార్ జిల్లా సింహాద్రిపురం మండలం కొవరంగుట్టపల్లి గ్రామ వాస్తవ్యులు. ఆంధ్రప్రభ ద్వారా 1978లో జర్నలిజం వ ృత్తిలో చేరిన శ్రీనాథ్ దాదాపు నాలుగు దశాబ్దాల పాటు కొనసాగారు. కడప జిల్లాలో పనిచేసినప్పుడు రాయలసీమ వెనుకబాటుకు సంబంధించి రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాలపై 'సెవెన్ రోడ్స్ జంక్షన్' పేరుతో ఆయన రాసిన కాలమ్స్ విశేషప్రాచుర్యం పొందాయి. 1990వ దశకంలో ఆయన కొన్నేళ్లపాటు బీబీసీ రేడియోకు పనిచేశారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(ఏపీయూడబ్ల్యూజే) కడప జిల్లా అధ్యక్షుడిగా దాదాపు 24 సంవత్సరాలు పనిచేశారు. ఆ తర్వాత ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శిగా కూడా పనిచేశారు. శ్రీనాథ్ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డికి అత్యంత సన్నిహిత జర్నలిస్టు కూడా.

**సీఎం జగన్ ఆశయాల మేరకు పనిచేస్తా**

ప్రెస్ అకాడమీ ఛైర్మన్‌గా నియమించినందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి శ్రీనాథ్ దేవిరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

# గౌరవ డాక్టరేట్ అందుకున్న టైటాస్



దేవరాపల్లి : దేశ రాజధాని లోని ఆంధ్ర భవన్ లో నిర్వహించిన నేషనల్ ఇండిపెండెంట్ బిషప్ కౌన్సిల్ జాతీయ సదస్సులో మండలంలోని సియోన్ ప్రార్ధన మందిరం రెవ.బిషప్ జి. టైటాస్ గౌరవ డాక్టరేట్ బిరుదు ను అందుకున్నారు. 2010లో నిస్సి అనే స్వచ్ఛంద సేవా సంస్థ స్థాపించి రిజిస్ట్రేషన్ సంస్థ ద్వారా భారత దేశంలో అనేక సంవత్సరముల నుంచి అన్ని వర్గాల వారికి మరి ముఖ్యంగా మైనారిటీస్, గిరిజన, ఆదివాసి ప్రాంతాలలో అనేక మైన సేవా కార్యక్రమాలను, సంక్షేమ కార్యక్రమాలను, వికలాంగులకు వీల్చైర్ ల పంపిణీ, మెడికల్ క్యాంప్ నిర్వహించడం, విద్యను ప్రోత్సాహించడం, వయోజన విద్యా కేంద్రాలను స్థాపించడం, దైవ సేవకులను ప్రోత్సహించడం, వితంతువు, వృద్ధులకు సహాయం అందించడంతో వారి సేవలను గుర్తించి యుసిటిసి ద్వారా గౌరవ డాక్టరేట్ అందించడం జరిగింది. ఈ కార్య క్రమంలో ఎన్ఐబి కౌన్సిల్ నేషనల్ చైర్మన్ డాక్టర్ మార్టిన్, సుప్రీం కోర్ట్ అడ్వకేట్ డాక్టర్ వరప్రసాద్, 28 రాష్ట్రాల నుంచి విచ్చేసిన బిషప్స్ సమక్షంలో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నేషనల్ మైనార్టీ కమిషన్ వైస్ చైర్మన్ డాక్టర్ జార్జ్ కురియన్ వేలాదిమంది లో ప్రముఖుల చేతుల మీదుగా ఈ గౌరవ డాక్టరేట్ పురస్కారాన్ని అందుకోవడం చాలా సంతోషంగా ఉందని టైటాస్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ గౌరవ డాక్టరేట్ ఆంధ్రప్రదేశ్లో విశాఖపట్నం జిల్లా వాసికి రావడం పట్ల వేలాది మంది ఆత్మీయులు శ్రేయోభిలాషులు క్రైస్తవ సంఘాలు హర్షం వ్యక్తం చేశారు. డాక్టర్ టైటాస్ మాట్లాడుతూ ఎంతో అత్యంత విలువైన ఈ పురస్కారం రావడం దేవుని కృపని ఇంకా భారతదేశానికి ఎనలేని సేవలు చేయాలని ఆశిస్తున్నాను అని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి వైస్సార్సీపీ సీనియర్ నాయకులు జూపూడి ప్రభాకరరావు హాజరుకావడం ఎంతో ఆనందంగా ఉందని టైటాస్ అన్నారు.

# విద్యార్థులు చట్ట వ్యతిరేక కలాపాలకు, ర్యాగింగ్కు దూరంగా ఉండండి

**న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సులో చోడవరం కోర్టు సీనియర్ సివిల్ జడ్జి : పి.ఆర్.రాజీవ్**



న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న చోడవరం కోర్టు సీనియర్ సివిల్ జడ్జి పి.ఆర్.రాజీవ్

చోడవరం : విద్యార్థులు పాఠశాల, కళాశాల స్థాయి నుంచి ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకుని వాటిని సాధించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని, అనవసరమైనటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, ర్యాగింగ్లు వంటి వాటికి దూరంగా ఉండాలని చోడవరం కోర్టు సీనియర్ సివిల్ జడ్జి పి.ఆర్.రాజీవ్ అన్నారు.స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో న్యాయ విజ్ఞానంపై శుక్రవారం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.

శనివారం (నేడు) జాతీయ న్యాయ సేవా దినోత్సవం సందర్భంగా కళాశాల విద్యా ర్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ న్యాయ విజ్ఞానంపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలన్నారు. అంతకు ముందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కృష్ణ ప్రసాద్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి పి.శ్రీనివాస మాట్లా డుతూ తల్లి దండ్రులను గౌరవిం చాలని, చదువుకునే వయస్సులో అనవసర విషయాల జోలికి పోకుండా చదువుపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో చోడవరం పోలీస్ స్టేషన్ మహిళా ఎస్.ఐ, టి.దివ్య, కళాశాల అధ్యాపకులు,విద్యార్ధినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు పెద్దబొడ్డేపల్లి గురుకుల విద్యార్థులు

**ప్రశంసించిన పాఠశాల ప్రిన్సిపల్ డి.సాల్మన్‌రాజు**



నర్సీపట్నం : రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పెద్ద బొడ్డేపల్లి ఏపీ ఆర్ ఎస్ స్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానం, ద్వితీయ స్థానాలు పొందినట్లు పాఠశాల ప్రిన్సిపల్ సాల్మన్ రాజు తెలిపారు. సీనియర్ విభాగంలో 10వ తరగతి చదువుతున్న ఆర్. శేఖర్ (400 మీటర్లు) ఆర్ భరత్ బాబు, షార్ట్పుట్ లో ద్వితీయ స్థానం, బి మనోజ్ కుమార్ డిస్క్ త్రో లో ప్రథమ స్థానం, జూనియర్స్ విభాగంలో వి మురళి షాట్పుట్ లో ప్రథమ స్థానం, బి పవన్ గణేష్ 100 మీటర్లు ప్రథమ స్థానం, కే సాంబశివరావు ఎనిమిదవ తరగతి డిస్క్ త్రో ప్రథమ స్థానం, ఎస్ రామ తేజ 400 మీటర్లు ద్వితీయ స్థానం, డి సాయి కుమార్ తొమ్మిదవ తరగతి 800 మీటర్లు ద్వితీయ స్థానం సాధించారన్నారు. వీరు ఈనెల 14వ తేదీ నుండి 17వ తేదీ వరకు నరసరావుపేట గుంటూరు జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరందరినీ పాఠశాల ప్రిన్సిపల్ డి సాల్మన్ రాజు ఇతర ఉపాధ్యాయులు పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

## ఎమ్మెల్యే సమక్షంలో
# టీడీపీ పార్టీలో చేరిన సీనియర్ వైస్సార్‌సీపీ నాయకులు



ఎమ్మెల్యే సమక్షంలో టీడీపీ పార్టీ లో చేరిన సీనియర్ వైస్సార్ సీపీ నాయకులు గుంట శేషారత్నం, సిరిసిపల్లి లక్ష్మి, కుప్పిలి మణిభూషణం, శెట్టి ధనరాజు

విశాఖపట్నం : 24వవార్డ్‌కు చెందిన వైస్సార్ సీపీ పార్టీ నాయకులు నేటి ప్రభుత్వం పరిపాలనలో పూర్తిగా విఫలమైందని పార్టీకి 9సంవత్సరాల నుండి ఎనలేని సేవలు అందించినప్పటికీ గుర్తింపు లేదని, వైస్సార్ సీపీ 24వార్డ్ మహిళ ప్రెసిడెంట్ గుంట శేషరత్నం వార్డ్‌లో తిగుతున్నప్పుడు ప్రజలలో చాలా వ్యతిరేకత ఉండటం వల్ల మానసికంగా విసుగు చెంది విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వాసు పల్లి గణేష్ కుమార్ టీడీపీ ఎమ్మెల్యే నాయకత్వం, అభివృద్ధి కార్యక్రమాలు, పేదవారి పట్ల చూపే దయాగుణం, ఎవరి కైనా బాగోలేదని చెప్పిన వెంటనే స్పం దించే తీరు, నిత్యం ప్రజలకు అందు బాటులో ఉండేలా వినూత్న మైన ప్రోగ్రామ్స్ లిడయల్ యువర్ ఎమ్మెల్యే, ప్రజా దర్బార్ వంటి ప్రోగ్రా మ్స్‌ను సమస్య తక్షణమే పరిష్కారాల కోసం ఏర్పాటు చేస్తున్నారు. ఎటువంటి ఎమ్మెల్యే వెంట ఉంటే వారికి తగిన ప్రాధాన్యత ఉంటాదని, ప్రజల దగ్గర తలెత్తుకుని తిరిగే ధైర్యం, సమస్యలను పరిష్కారించే దమ్ము దొరుకుతుందని నమ్మకంతో, రాబోయే జీవీఎంసీ మేయర్ ఎలక్షన్‌లో టీడీపీ మేయర్‌గా గెలిపించటానికి మా వంతు అహర్నిశలు కష్టపడి పనిచేస్తామని తెలియజేశారు.

## సైక్లింగ్ లో చంద్రంపాలెం ఉన్నత పాఠశాల విధ్యార్థులు ఘనత




మధురవాడ : చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రాష్ట్రంలోనే ఆదర్శ పాఠశాల గా గుర్తింపు పొందిన పాఠశాలలో విద్య తో పాటు క్రీడలలోనూ విధ్యార్థులు దూసుకు పోతున్నారు, వరుసగా ఏదో ఒక క్రీడలలో పతకాలు సాధిస్తూ శబాషనిపిస్తున్నారు. అక్టోబర్26,27,తేదీలలో విజయవాడ దరి గన్నవరం లో సైక్లింగ్ అసోసియేషన్ ఆద్వర్యంలో అండర్1814 రాష్ట్ర స్థాయి సైక్లింగ్ షిప్ పోటీలలో పాఠశాల తరపున అలమండ విజయ్, కె సురేష్, కె వీరగని వాసు,పదవ తరగతి, పాల్గొన్నారు, అండర్18కేటగిరిలో కె వీరగనివాసు, బంగారు పతకం, అండర్14కేటగిరిలో కె సురేష్ బంగారు పతకం, అలమండ విజయకుమార్ వెండి పతకం సాధించారు, ఇంతేకాక జాతీయ స్థాయికి ఎంపిక కాబడి నవంబరు12తేదీ నుండి16వరకు రాజస్థాన్, బీకనూర్ నందు జరగబోయే జాతీయ స్థాయి సైక్లింగ్ పోటీలలో పాల్గొనబోతున్నట్లు ఫిసికల్ డైరెక్టర్ రాము తెలిపారు, ఈ సందర్భంగ పాఠశాల పిడి ఆద్వర్యంలో ప్రదాన ఉపాధ్యాయులు ఎం రాజాబాబు, అదనపు హెచ్‌ఎం జయప్రద, అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.

## ఆంగ్లమాధ్యమాన్ని రద్దుచేయాలి



గాజువాక : రాష్ట్రప్రభుత్వ మండలప్రజాపరిషత్ విద్యాలయాలలో ఒకటవ తరగతి నుంచి 8వ తరగతి వరకు తెలుగు భాషకు బదులు ఆంగ్లమాధ్యమాన్ని వచ్చే ఏడాది నుంచి ప్రవేశపెడుతూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను తక్షణమే రద్దుచేయాలని గాజువాక పట్టణ పౌరహక్కుల సంఘం అధ్యక్షులు టి.రామమూర్తి కోరారు. శుక్రవారం గాజువాక స్వామీ విద్యానికేతన్ హైస్కూల్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో సాహిత్యసుధ వ్యవస్థాపకులు అద్దంకి రాఘవాచార్యులు, గాజువాక పట్టణ పౌరహక్కుల సంఘం అధ్యక్షులు టి.రామమూర్తిలు పాల్గొని మాట్లాడుతూ తెలుగు భాష గొప్పతనాన్ని వివరించారు. పిల్లలకు 6వ తరగతినుంచే ఆంగ్లమాధ్యమాన్ని ప్రవేశపెడితే తెలుగును మర్చిపోతారన్నారు. తెలుగు భాష సంస్కృతికి, జాతి జీవనానికి పునాది అని అన్నారు. దేశభాషలందు తెలుగు లెస్స అని శ్రీకృష్ణదేవరాలయులు అన్న మాటలను గుర్తు చేసారు. మాతృభాష గొప్పతనాన్ని పిల్లలకు వివరించవలసినదిపోయి, చివరకు తెలుగు భాషను మర్చిపోయే పరిస్థితిని ప్రభుత్వం తీసుకురావడం దురదృష్టకరమని ఆవేదనలను వ్యక్తంచేసారు. అందువలన ప్రభుత్వం తక్షణమే ఇటువంటి ఆదేశాలను ఇవ్వకుండా నిలిపివేయాలని కోరారు. స్వామి విద్యానికేతన్ ప్రిన్సిపాల్ పాలూరు లక్ష్మణస్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ప్రముఖ వైద్యురాలు డా.హేమలత, చిక్కాల సత్యన్నారాయణ, పి.లక్ష్మణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సాహిత్యాభిలాషకు పునాది సోషల్ మీడియా

**- వక్త సన్ మూర్తి**



విశాఖపట్నం : సాహిత్యాభిలాష ఉండే వారు తమ ప్రతిభను చాటుకునేందుకు సామాజిక మాధ్యమాలు ఎంతగానో దోహదపడుతుందని సోషల్ మీడియా స్టేట్ చైర్మన్ సన్ మూర్తి పేర్కొన్నారు ఎబతీఅవతీ ఏశిఎమ్ఘతీఎ లో నిర్వహిస్తున్న పుస్తక ప్రదర్శనలో భాగంగా శుక్రవారం సాయంత్రం విశాలాంధ్ర పుస్తక ప్రదర్శన సాహిత్య వేదిక వద్ద ఒబఅ మూర్తి సాహిత్యం సామాజిక మాధ్యమం అనే అంశంపై కీలకోపన్యాసం చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో రచయితలు తమ విలువైన రచనలను తమ సాహిత్యాన్ని పదిమందికి తెలియజేయాలంటే పుస్తక ప్రచురణ తప్పనిసరి అయి ఉండేదని నేటి కాలంలో సోషల్ మీడియా విస్తృతంగా అభివృద్ధి చెందడంతో ఉత్సాహవంతులైన వారు తాము ఎటువంటి తరహా రచన చేసిన దానిని సమాజానికి పరిచయం చేసేందుకు ఇది చక్కని వేదిక అవుతుందని పేర్కొన్నారు తెలుగు సాహిత్యం కంటే ఆంగ్ల సాహిత్యం ముందుగా డిజిటలైజేషన్ అయిందని కాలక్రమేణా మన తెలుగు సాహిత్యం కూడా డిజిటలైజేషన్ అనేక పుస్తకాలు మనకి నెట్లో అందుబాటులో ఉన్నాయని మూర్తి పేర్కొన్నారు భారతదేశానికి సంబంధించిన అనేక గ్రంధాలు సాహిత్య మూలాలు రచయితలకు సంబంధించిన వివిధ సమాచారం డిజిటలైజేషన్ ఇంకా కొంత కావాల్సి ఉందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు దేశంలో వివిధ భాషల సాహిత్యం డిజిటలైజేషన్ కంటే మన తెలుగు సాహిత్యం కొంత త్వరితగతిన ఈ ప్రక్రియ పూర్తి చేసుకుంటుందని రాబోయే రోజుల్లో ఇది మరింత పురోగతి సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు అయితే సమాజానికి మూలం సాహిత్యమని పుస్తకపఠనం తగ్గడం ద్వారా మనిషి జ్ఞాన సంపత్తి తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు సమగ్ర సమాచారం కోసం తప్పనిసరిగా మనం ప్రింట్ ప్రక్రియలోనే మనం చూడగలమని తెలిపారు అప్పటికప్పుడు మనం సమాచారం తెలుసుకునేందుకు డిజిటల్ విధానం అవసరమని అయితే సమగ్ర సమాచారం మాత్రం మనం పుస్తకాల నుంచి లేదా డిజిటలైజేషన్ అయినటువంటి సమాచారాన్ని ప్రింట్ తీయడం ద్వారా మాత్రమే తెలుసుకోవడానికి సాధ్యపడుతుందని వెల్లడించారు రాబోయే రోజుల్లో రచయితలంతా తమ పుస్తకాలు ప్రింట్ చేయడంతోపాటు పుస్తకం ప్రింట్ చేసే ముందు వారు తీర్చిదిద్దిన టువంటి డిజిటల్ ప్రక్రియను కూడా తిరిగి డిజిటలైజేషన్ అయ్యేటట్టు నెట్లో అందుబాటులో ఉండేటట్టు ప్రయత్నిస్తే అది మరింత ఎక్కువమంది పాఠకులకు ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో చీ దీ మూర్తి ramprabhu, uppala అప్పలరాజు విజ్ఞానందు శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు

# ఈవోకు దేవస్థానం ఉద్యోగులు వినతులు



అన్నవరం.... తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం సత్యగిరి కొండపై దేవస్థానం వారి అనుమతి మేరకు దాత యమ్.సింగారెడ్డి ఉచిత సామూహిక కళ్యాణ మండపమును నిర్మించి దానిని 11వ తేదీన ప్రారంభించుటకు ఆహ్వాన పత్రికలను ముద్రించి ఇప్పటికే పంపిణీ చేసారు.అయితే ఈ ఆహ్వాన పత్రికలో దేవస్థానం అధికార ప్రతినిధులైన దేవస్థానం కార్యనిర్వహణాధికారి మరియు చైర్మెన్ పేర్లు ముద్రించక పోవడముతో దేవస్థానం ఉద్యోగ సంఘాలు తీవ్ర ద్రిగ్భాంతి చెందారు.దేవస్థానం వారి స్థలంలో దేవస్థానం వారి అనుమతితో కళ్యాణ మండపము నిర్మించి,ప్రారంభోత్సవ ఆహ్వాన పత్రికలో దేవస్థానం అధికార ప్రతినిధుల పేర్లు లేక పోవడంతో దేవస్థానం ఉద్యోగ సంఘం తీవ్ర అభ్యంతరము వ్యక్తం చేసారు.ఈ విషయములో దేవస్థానం కార్యనిర్వహణాధికారి వి.త్రినాధరావుకు దేవస్థానం ఉద్యోగ సంఘం తరపున ఒక వినతి పత్రము సమర్పిస్తూ ఇటువంటి అనుచిత చర్యలు అరికట్టక పోతే భవిష్యత్తులో ఇటువంటివి మరలా పునరావృతం అవుతాయని కాబట్టి ఇకపై దాతల దాతృత్వమును స్వీకరించు విషయములో తగిన నిబంధనలు రూపొందించి పటిష్టముగా అమలు పరచు విధముగా చర్యలు తీసుకోవాలని దేవస్థానం ఉద్యోగులు సంఘం కోరింది.ఈ కార్యక్రమంలో ఏఈవో ప్రసాద్,పిఆర్వో కొండలరావు, సూపరింటెండెంట్లు దామెర.కృష్ణారావు,అనకాపల్లి. ప్రసాద్, బలువు.సత్య శ్రీనివాస్,కోటమర్తి.సతీష్, కోళ్ళ.రవిబాబు, గంటా.విష్ణు,కంచిభట్ల.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉరిపోసుకొని యువకుడు ఆత్మహత్య



గాజువాక: సోరియాసిస్ వ్యాధితో భాదపడుతున్న యువకుడు మనస్తాపానికి గురై చెట్టుకు ఉరిపోసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గాజువాక పోలీస్ స్టేషన్ పరిధి మిందిగ్రామంలో శుక్రవారం ఈ సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం....అక్కిరెడ్డిపాలెం ప్రాంతానికి చెందిన నరేష్‌కుమార్(27) గత కొన్నాళ్ళుగా సోరియాసిస్ వ్యాధితో భాధపడుతున్నాడు. దీంతో మనస్తాపానికి గురై మింది గ్రామంలోని చెరువు వద్దగల రావి చెట్టుకు ఉరిపోసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు సమాచారంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కెజిహెచ్‌కు తరలించారు. పూర్తి వివరాలు తెలియరావలసివుందని, కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గాజువాక పోలీసులు తెలిపారు.

## సీతమ్మదార రాకెట్ టెన్నిస్ పార్క్ అభివృద్ధికి కృషి

*- వైకాపా ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త- కె కె రాజు*



సీతమ్మధార : విశాఖ ఉత్తర నియోజకవర్గం 9వ వార్డు, సీతమ్మదార రాకెట్ టెన్నిస్ పార్క్ ను శుక్రవారం విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు సందర్శించి పార్క్ లో ఉన్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ పార్క్ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ జోన్-2 కమిషనర్ శ్రీనివాస్, అధికారులు,9వ వార్డు అధ్యక్షులు ఏ.గిరి,కిరణ్ రాజు,శైలేష్, విశ్వనాధరాజు, రాజేష్,వాసు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

గాజువాక: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైయస్ఆర్ రైతుభరోసా పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని గాజువాక మండల తాహాశీల్దార్ చిన్నికృష్ణ శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. రైతులకు ఉన్న ఇబ్బందుల పరిష్కారం కోసం శనివారం ఉదయం 9గం.నుంచి గాజువాక మండల కార్యాలయంలో ప్రత్యేక స్పందన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొని తమ ఇబ్బందులను పరిష్కరించుకోవాలని కోరారు. పట్టదారు పాసుపుస్తకములు/1బి ఆధార్‌కార్డు, బ్యాంకు పాసుపుస్తకము అకౌంట్ వివరాలతో స్పందన కార్యక్రమానికి హాజరై సమస్యలను పరిష్కరించుకోవలసినదిగా విజ్ఞప్తి చేసారు.

# టీడీపీ ఆధ్వర్యంలో గంటా సమావేశం

భీమునిపట్నం : భీమిలి డివిజన్ టిడిపి అధ్యక్షుడు గంటా నూకరాజు ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయం లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూకరాజు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ లో పది వేలు రూపాయల లోపు డిపాజిట్ లు చేసిన వారికి తక్షణమే చెల్లింపులు జరిగే విధంగా గురువారం ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి చెక్కుల పంపిణీ కార్యక్రమం పెట్టడం శుభపరిణామమని అన్నారు. కానీ అగ్రిగోల్డ్ బాధితుల విషయంలో గత ప్రభుత్వం హయాంలోనే ఈ పక్రియ జరిగిందని చెప్పారు. అప్పటి ప్రభుత్వానికి హైకోర్టు ఇచ్చిన సలహామేరకు పదివేలు లోపు డిపాజిట్ లు చెల్లించుటకు అప్పటి ముఖ్య మంత్రి సమక్షంలో మంత్రివర్గంలో తీర్మానం చేసి 336 కోట్లు కేటాయిం చారని, ఎలక్షన్ కోడ్ అందుబాటులోకి రావడం, ఎన్నికలు జరగ డం ప్రభుత్వం మారడం జరిగిందని తెలిపారు.గత ప్రభుత్వ హయాంలోనే అగ్రిగోల్డ్ బాధితుల వివరాలు, డిపాజిట్ ల వివరాలు వంటి వివరాలు అన్ని ఏ మండలానికి సంబంధించి ఆ యొక్క మండలానికి పోలీస్ స్టేషన్ పరిధిలో కౌంటర్ లు పెట్టి మొత్తం సమాచారం అంతా సేకరించి, దానికనుగుణంగా డిపాజిట్ దారులకు హైకోర్టు సూచన మేరకు కేటాయింపులు జరిగాయని అన్నారు. చంద్రబాబు పేద కుటుంబంలో పుట్టి పెరిగి పేదవారి కన్నీళ్లు తెలిసిన మనిషని, అందుకే ఆర్భాటాలు లేని జీవితం అనుభవిస్తూ ప్రజాసేవకె తన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు.

ఒక పక్క నిత్యావసర ధరలు అందుబాటులో లేక, మరోపక్క కార్మికులకు ఉపాధి అవకాశాలు లేక పేద ప్రజలు అల్లాడుతుంటే మంత్రులు ముఖ్యమంత్రి ని పొగిడే పనిలో పడ్డారని గంటా నూకరాజు తెలిపారు.

# మూల్యాంకన కేంద్రాలను పరిశీలించిన రిజిస్ట్రార్

### ఫలితాల వేగవంతం చేయడానికి ప్రత్యేక ప్రణాళిక



విశాఖపట్నం: ఆంధ్రవిశ్వవిద్యాలయం డిగ్రీ ప్రశ్నా పత్రాల మూల్యాంకన కేంద్రాలను ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ తనిఖీ చేశారు. యూజీ పరీక్షల డీన్ ఆచార్య డి.వి.ఆర్ మూర్తితో కలసి మూల్యాంకన కేంద్రాలను పరిశీలించారు. పరీక్షల మూల్యాంకనం జరుగుతున్న విధానాన్ని గమనించారు.

ఫలితాలు వేగవంతం చేయడానికి అనుసరించాల్సిన విధానాన్ని అధకారులకు సూచించారు.

# మాధవనగరంలో తాటాకిల్లు దగ్ధం



నాతవరం: నాతవరం మండలం మాధవనగరం గ్రామంలో గురువారం రాత్రి తాటాకు ఇల్లు అగ్నికి ఆహుతైంది. గ్రామానికి చెందిన గుడివాడ చిన్నబ్బాయి భార్య ఇంటిలో రాత్రి వంట చేస్తుండగా ఇంటికి మంటలు వ్యాపించాయి. దీంతో ఇల్లు పూర్తిగా కాలిపోయాయి. కట్టుబట్టలతో కుటుంబ సభ్యులు బయటపడ్డారు. ఇంట్లో ఉన్న గృహోపకరణాలు, రెండు తులాల బంగారం, 2 లక్షల నగదు కాలిపోయాయని బాధితుడు గుడివాడ చిన్నబ్బాయి తెలిపారు.

# బాధితులకు జనసేన బియ్యం, సరుకులు పంపిణీ



నాతవరం: మాధవనగరం గ్రామంలో గురువారం రాత్రి గుడివాడ చిన్నబ్బాయికి చెందిన ఇల్లు అగ్నికి ఆహుతి కావడంతో శు క్రవారం జనసేన నియోజకవర్గ నాయకులు రాజాన వీరసూర్యచంద్ర ఆధ్వర్యంలో పార్టీ తరపున 25 కేజీల బియ్యం, పప్పు, కూరగాయలు అందించాఎచరు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ ఇల్లు కాలిపోయి సర్వసం కోల్పోయిన బాధితులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో నర్సీపట్నం నియోజకవర్గ నాయకులు పూడి చక్రవర్తి, గుడివాడ కృష్ణ, మారిశెట్టి రాజా, బి.మురళీ, మాజీ జెడ్పీటీసీ మంగ తదితరులు పాల్గొన్నారు.

# అరకు, అనకాపల్లి యంపీల దంపతులకు సన్మానం



గొలుగొండ: అరకు ఎంపి మాధవి, అనకాపల్లి ఎంపి డాక్టర్ సత్యవతి దంపతులకు మండలంలో కొత్త ఎల్లవరం గ్రామంలో గురువారం రాత్రి స్థానిక వైయస్సార్ నాయకులు ఘన సన్మానం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో మరిడితల్లి జాతర సందర్భంగా అమ్మవారిని అరకు ఎంపి మాధవి, అనకాపల్లి ఎంపి డాక్టర్ సత్యవతి దర్శించుకున్నారు. అనంతరం స్థానిక వైసిపి నాయకులు ఇద్దరు ఎంపిల దంపతులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎంపిలు స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసమస్యలపై స్పందించి వాటిని వెంట వెంటనే పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు సుర్ల గిరిబాబు, కన్నూరి సత్యనారాయణతో పాటు కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్హత ఉన్న ప్రతీ రైతుకు వైయస్సార్ రైతు భరోసా అందాలి

కోటవురట్ల: అర్హత ఉన్న ప్రతీ రైతుకు వైయస్సార్ రైతు భరోసా పథకం అందాలని, దీనిపై గ్రామాల్లో మిగిలిన రైతులకు అవగాహన, ప్రత్యేక స్పందన కార్యక్రమం నిర్వహించాలని తహశీల్దార్ రామారావు కోరారు. గురువారం తహశీల్దార్ కార్యాలయంలో వ్యవసాయశాఖ, రెవెన్యూశాఖలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రైతు భరోసా పథకంపై అర్హత ఉన్న రైతులకు న్యాయం జరగాలన్నారు. దీనిపై నవంబరు 9న రెండవ శనివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ప్రత్యేక స్పందన కార్యక్రమం నిర్వహించి మిగిలిన రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించి వారికి రైతు భరోసా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కృష్ణమూర్తి, ప్రసాద్, పలువురు గ్రామ రెవెన్యూ అధికారులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# పరిమళించిన మానవత్వం ...



**కోనేటి కమల(63) ఎవ్వరూ లేని అనాథ... స్థానిక వెంకటేశ్వర మెట్ట ప్రాంతంలో ఉంటూ చిన్న చిన్న పనులు చేసుకొంటూ జీవించేది... ఇటీవల ప్రమాదవశాత్తు కాలు విరిగింది... అప్పటి నుంచి రోడ్డు పక్కన చిన్న తార్పలం కింద ఉంటోంది. నేడు సాయి పూజా ఫౌండేషన్ అధ్యక్షులు, 27 వ వార్డు మాజీ కార్పొరేటర్, ప్రముఖ సంఘ సేవకులు వానపల్లి రవికుమార్ సందర్శించి ఆమెను కెజిహెచ్‌కి తరలించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.**

# విద్యా వాలంటీర్ల నియామకానికి దరఖాస్తుల స్వీకరణ

గొలుగొండ: మండలంలో ఇప్పటి వరకు మూతపడిన కుమారపురం, గాదంపాలెం పాఠశాలలను మళ్లీ తెరిపించి విద్య అందించేందుకు జిల్లా అధికారులు నుంచి ఆదేశాలు వచ్చాయని ఇన్‌చార్జ్ ఎంఇఒ టి.అమృతకుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఇక్కడ పని చేసేందుకు సిఆర్ విద్యా వాలంటీర్ల నియామకానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. వీటిలో డిఎడ్ పాసైన అభ్యర్థులను నియమిస్తామన్నారు. వీరంతా ఈ నెల 10లోగా తమ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని ఆయన సూచించారు.

### ఈ నెల 9న రైతు భరోసాపై స్పందన కార్యక్రమం


నాతవరం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వైయస్సార్ రైతు భరోసా కార్యక్రమంలో రైతులకు ఉన్న ఇబ్బందులు పరిష్కారం చేయడం కోసం ఈ నెల 9న శనివారం ఉదయం 9గంటల నుండి నాతవరం మండల తహసీల్దారు కార్యాలయంలో రైతు భరోసా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక స్పందన కార్యక్రమం జరుగుతుందని తహశీల్దార్ జె.శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ పథకంలో రైతు భరోసా పొందక ఇబ్బందులు పడుతున్న రైతులు తమ పట్టాదారు పాసుపుస్తకములు, 1బి, ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్ వివరాలతో ప్రత్యేక స్పందన కార్యక్రమమునకు హాజరై సమస్యలు పరిష్కారం చేసుకోవాలని ఆయన సూచించారు.

# జాతీయ 65వ స్కూల్ గేమ్స్ బాక్సింగ్ పోటీలకు ఇద్దరు మహిళా బాక్సర్లు ఎంపిక



నర్సీపట్నం: ఈ నెల 19 నుండి 22 వరకు ఢిల్లీలో త్యాగరాజ స్టేడియంలో జరుగుచున్న జాతీయ స్కూల్ గేమ్స్ బాక్సింగ్ పోటీల్లో నర్సీపట్నం ఏపి కేవీకే బాక్సింగ్ మహిళా బాక్సర్ బత్తుల గంగోత్రి(63 కేజీలు) అండర్ 17 విభాగంలోనూ, కొలుకుల కృష్ణవేణి(57 కేజీలు) అండర్19 విభాగంలో రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్‌లో బంగారు పతకాలు సాధించి జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. ఈ పోటీలకు ఆంధ్రప్రదేశ్ నుండి 13 మంది పాల్గొంటున్నారు. వీరిని స్కూల్ గేమ్స్ అథారిటీ అఫ్ ఆంధ్రప్రదేశ్ వారు పంపించనున్నారు. వీరు జాతీయ స్థాయిలో పథకాలు తీసుకు రావాలని నింజాస్ అకాడమీ డైరెక్టర్స్ బంగారు నాయుడు, వెలగా నారాయణ, వుడా రాము, టి.రత్నకుమారి, బి.శ్యామల కోరారు.

# మహిళలు ఆర్ధికంగా అభివృద్ధి చెందాలి



గొలుగొండ: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని వైయస్సార్ క్రాంతి పథకం ప్రాజెక్టు మేనేజర్ రత్నాకర్ తెలిపారు. ఐకేపి కార్యాలయంలో శుక్రవారం మహిళా సంఘాల ప్రతినిధులు, ఐకేపి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలు సంఘాలు సక్రమంగా కట్టే విధంగా సంఘంలో సభ్యులకు సూచనలు ఇవ్వాలని అప్పుడే సంఘాలు అభివృద్ధి చెందటం జరుగుతుందని తెలిపారు. ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ సంఘాల ప్రణాళికల తయారీ విధానం ఎంత వరకు వచ్చిందని చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం గోవిందరావు, ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

# నూకాంబిక దేవస్థాన ఈవోపై కలెక్టర్‌కు ఫిర్యాదు



అనకాపల్లి: ప్రభుత్వ కార్యక్రమాల్లో అధికారులు ప్రొటోకాల్ పాటించిక పోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు.

శుక్రవారం కలెక్టర్ కార్యాలయం లో కలెక్టర్ వినయ్ చంద్‌ను కలిసిన శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వర రావు అనకాపల్లి నియోజకవర్గంలో ప్రభుత్వ నిబంధనలకు ప్రొటోకాల్ అమలు చేసే విషయంలో నిబంధనలను అతిక్రమించి వ్యవహరిస్తున్నారని ఫిర్యాదు చేశారు. అందులో భాగంగా దేవదాయ ధర్మాదాయ శాఖ లో, ముఖ్యంగా శ్రీనూకాంబిక అమ్మవారి దేవస్థానం సహాయ కమిషనర్ టి అన్నపూర్ణ ఇతర దేవాలయం ఆఫీసర్లు వ్యవహరిస్తున్న తీరు దారుణంగా ఉందని పిర్యాదు లో పేర్కొన్నారు. అందుకు సంబంధించిన వివిధ ప్రభుత్వ కార్యక్రమాలకు చెందిన ఆహ్వాన పత్రికలు, పోస్టర్లు పత్రికా ప్రకటన ల ను అన్నీ ఆధారాలు గా చూపించి నట్లు తెలిపారు. తక్షణమే ఈ అంశాలపై విచారణ జరిపి చర్యలు చేపట్టాలని, అలాగే ఇక పై జరిగే ప్రభుత్వ కార్యక్రమాలు అన్ని విషయంలో కూడా తూచా తప్పకుండా ఫోటో కాల్ పాటించేలా ఆదేశాలివ్వాలని కోరినట్లు తెలిపారు.

# ఘనంగా శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి రాటోత్సవం



విశాఖపట్నం : ఉత్తరాంధ్ర కల్పవల్లి శ్రీ కనకమహాలక్ష్మి మార్గశిర మాసోత్సవాలకు సంబంధించిన రాటోత్సవం శుక్రవారం కార్తీక ఏకాదశి రోజున ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా వీఎంఆర్డీఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ రావు, దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్లు హాజరైయ్యారు. ప్రతి ఏటా నెల రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ వేడుకలకు జాయింట్ కలెక్టర్ పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని ద్రోణంరాజు వెల్లడించారు. భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా క్యూలైన్లు, అమ్మవారి దర్శన ఏర్పాట్లు, అలంకరణ వంటి ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు అధికారులు ఇప్పటికే చర్యలు చేపట్టారన్నారు. దేవదాయ కమిషనర్ బెల్లంపల్లి శ్రీనివాస్ నిర్దిష్టమైన ఆదేశాలు మేరకు మంచి ఏర్పాట్లు చేస్తున్నారని, భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని అమ్మవారిని దర్శించుకుని మహాభాగ్యం పొందుతారని ఆశిస్తున్నానన్నారు. వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ నెలరోజుల పాటు జరిగే ఉత్సవాలకు 10 లక్షల మంది భక్తులు దర్శించుకునేందుకు వస్తారని, అటువంటి మహత్తరమైన కార్యక్రమానికి ఎటువంటి ఆటంకాలు కల్గకూడదని పనులు ప్రారంభోత్సవానికి శ్రీకారం చుట్టామన్నారు. అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ కూడా ఈ విశాఖ పురప్రజలపై వుండాలని, పిల్లలకు మంచి విద్యా, ఉద్యోగకల్పన, ధైర్యం ఇవ్వాలని కోరుతున్నామన్నారు. దేవస్థానం కార్య నిర్వాహణ అధికారి ఎన్వీఎస్ఎన్ఎన్ మూర్తి మాట్లాడుతూ ఏకాదశి శుభప్రదమైన రోజున రాట వేయడం జరిగడం ఆనందాయకమన్నారు. ఈ నెల 27వ తేదీ నుండి డిసెంబర్ 26 వరకు మార్గమాసోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతాయని వెల్లడించారు. ఈ ఏడాది ఐదు గురువారాలు పడిన ప్పటికీ ఐదో గురువారం సూర్యగ్రహణం సంబవించిన సందర్భంగా నాలుగవ గురువారమే ముగింపు చేస్తున్నామన్నారు. ఆరోజు మహాఅన్నదానం జరుగుతుందని వెల్లడించారు. మార్గశిర ఉత్సవాల్లో బాగంగా మొదటి గురువారం ఈ నెల 28న ప్రారంభం కాగా, డిసెంబర్ 5వ తేదీన రెండోవ గురువారం, 11వ తేదీన సహస్రదీపాలం కరణ జరుగుతుందన్నారు. డిసెంబర్ 12వ తేదీన మూడోవ గురువారం - 15వ తేదీన వేదసభ, 19వ తేదీన నాల్గొవ గురు వార వేడుకలు జరుగుతాయన్నారు. అలాగే 21వ తేదీన రథోత్సవం, 22న అర్చక సదస్సు, 26వ తేదీన ఐదోవ గురువారం నాడు సహస్ర ఘట్టాభిషేకం ఘనంగా నిర్వహించనున్నట్లు తెలియజేశారు. భక్తులకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఈవో మూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో వి. రాంబాబు, డిప్యూటీ ఈఈ సిహెచ్. వి.రమణ, ఆలయ చైర్మన్ జెర్రిపోతుల ప్రసాద్, మాజీ చైర్మన్లు ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. అతి ధులుకు ఆలయ వర్గాలు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి, సాంప్రదాయ ప్రకారం కండువా కప్పి అమ్మవారి ఫోటో, ప్రసాదాలును అందజేశారు.



# ఘనంగా అయ్యప్ప స్వామి కలశపూజ



రావులపాలెం: సర్వ మానవాళిని సుఖ శాంతులతో వర్ధిల్లింపజేసే విధంగా అలనాడు వెలసిన అయ్యప్ప స్వామి కలశ పూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. మండల పరిధి ఈతకోటలో గౌడ రామాలయం వీధిలో మానే సూరిబాబు గురుస్వామి ఆధ్వర్యంలో 18వ అయ్యప్ప కలశ పూజా కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో గన్నవరం వాస్తవ్యులు బాలు గురుస్వామి పాల్గొని పూజలు నిర్వహించగా ముందుగా లక్ష్మి గణపతి హెూమం, అనంతరం రాత్రి కలశ పూజ నిర్వహించారు. పవిత్ర మణికంఠుని పూజా కార్యక్రమంలో విశేషంగా స్వాములు పాల్గొని పూజాకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భముగా వెదిరేశ్వరం వాస్తవ్యులు వాసా వెంకటేశ్వరరావు, వాడపాలెం వాస్తవ్యులు వనుబోలు సత్యనారాయణ గురుస్వామి, దేవరపల్లి వాస్తవ్యులు కట్టా నారాయణ గురుస్వామి, వాడపాలెం వాస్తవ్యులు వరగన వరబాబు గురుస్వాములు పాల్గొని అత్యంత వైభవంగా కన్నుల పండుగగా వీరమణికంఠుని నామస్మరణతో స్వామియే శరణం అయ్యప్ప అని కొలుస్తూ పురవీధులలో నృత్యం చేసుకుంటూ డప్పు వాయిద్యాలు భాణా సంచా కాల్పుల నడుమ స్వామి వార్ని కొలుస్తూ గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామి కారణ జన్ముడని, మణికంఠుని పుట్టుక విశిష్ఠతను వివరించారు.




# భీమిలి ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లు



భీమునిపట్నం: భీమిలి ఉత్సవాలకు భారీగానే ఏర్పాట్లు జరుగుతున్నాయి. శనివారం ఉదయం తగరపువలస లో పర్యాటక సంస్కృతి క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేతులమీదుగా ప్రారంభం కానుంది. ఇందుకు గాను ఇప్పటికే తగరపువలస పుట్‌బాల్ గ్రౌండ్ భీమిలి బీచ్ వద్ద స్టేజీ ఏర్పాటులు చేస్తున్నారు. సాయంత్రం ఆరు గంటల నుంచి కార్యక్రమాలు మొదలు అవుతాయి . శాస్త్రీయ నృత్య ప్రదర్శన, జబర్దస్త్ టీం, ఢీ టీం, సినీ గాయకులు సాకేత్, మాళవిక సంగీతం, స్థానిక కళాకారులచే ప్రదర్శనలు, బాడీ బిల్డింగ్, బాక్సింగ్ పోటీలు తదితర కార్యక్రమాలు జరుగుతాయి. అదేవిధంగా శుక్రవారం ఉదయం తొమ్మిది గంటలకు భీమిలి ఉడా మిని స్టేడియంలో ఎండ్ల బళ్లు పందాలు, మధ్యాహ్నం 3 గంటలకు కార్నివాల్ , 5 గంటలకు స్టాల్స్ , దేవాలయాల నమూనాలు, ఢీ టీం డాన్స్ ప్రదర్శన, స్థానిక క్రీడాకారుల ప్రదర్శన, శాస్త్రీయ నృత్య ప్రదర్శన, జబర్దస్త్, సాకేత్, మాళవికల సినీ ఆర్కెస్ట్రా , కార్యక్రమాలు ఉంటాయి. అదేవిధంగా 10వ తేదీన సాయంత్రం ఐదు గంటలకు తగరపువలసలో గిరిజన ప్రదర్శన, పి.ఎస్ రెడ్డి మ్యాజిక్ షో, గీతామాధురి సినీ గీతాలు, శ్రీకృష్ణ సంగీత విభావరి, క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు, అదేవిధంగా భీమిలి లోమధ్యాహ్నం 2 గంటలకు పడవల పోటీలు,ముగింపు కార్యక్రమం, గీతామాధురి, శ్రీకృష్ణ ల సినీ గీతాలు, బి.ఎస్. రెడ్డి మ్యాజిక్ షో,గిరిజన ప్రదర్శన, కళాకారుల ప్రదర్శన, రంగస్థల ప్రదర్శన కార్యక్రమాలు ఉంటాయి. ఇప్పటికే తగరపువలస ,భీమిలి బీచ్ వద్ద ఏర్పాట్లు పూర్తి చేసారు. గత మెన్నడూ లేనివిధంగా ఈ ఏడాది ఉత్సవాలు నిర్వహించాలనీ మంత్రి ముత్తెంశెట్టి శ్రీనివాసరావు అధికారులను ఆదేశించారు. ఈ ఉత్సవాలు తిలకించేందుకు చుట్టు ప్రక్కల ప్రాంతాల నుంచి వచ్చే వారికి ఇబ్బందులు పడకుండా అన్ని చెప్పారు. అందుకు తగిన ఏర్పాట్లు పూర్తి చేసారు. ఇందుకు గాను భీమిలి, తగరపువలస లలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. అనంతరం మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అక్కడ ఏర్పాట్లన్నీ దగ్గరుండి పరిశీలించి, అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమాలు నేడు సాయంత్రం ప్రారంభం కానున్నాయి.



## ఘనంగా గౌరీపరమేశ్వరుల రాటమహోత్సవం



కంచరపాలెం: గ్రేటర్ విశాఖ 41వ వార్డు ఐటీఐ కూడలి వద్ద గౌరీపరమేశ్వరుల రాట మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పశ్చిమ నియోజకవర్గ ఎంఎల్ఏ పిజివిఆర్ నాయుడు (గణబాబు) ముఖ్య అతిధిగా హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ కార్తీక మాసం ఆధ్యాత్మికంగా పూజలు, వ్రతాలకు పెట్టింది పేరుగా ఉండిన ఈమాసంలో ప్రజలు భక్తిశ్రద్ధలతో గౌరీపరమేశ్వరులను అర్చించి తరిస్తుంటారు. అటువంటి ఈ పూజకార్యక్రమంలో భక్తులు విరివిగా పాల్గొని స్వామివార్ల కృపకు పాత్రులు కాగలరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంచరపాలెం గౌరీ సంఘం ప్రెసిడెంట్ సూరి అప్పారావు, సత్యనారాయణ మూర్తి, లక్ష్మి నారాయణ, సూర్యనారాయణ, వార్డ్ యువ నాయకులు కార్తీక్ (కుట్టు), పెంటకోట అజయ్ రాజు, గ్రామపెద్దలు మరియు వార్డు నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

చదవండి
చదివించండి
విజయభాను




# ప్రపంచస్థాయి పోటీని తట్టుకునేందుకే పాఠశాలల్లో ఆంగ్లమాధ్యమం

## విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్

అమరావతి : గ్రామీణ విద్యార్థుల ప్రపంచస్థాయి పోటీని తట్టుకునేందుకే పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంను తీసుకువస్తున్నట్లు విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. రాష్ట్రంలో 70 లక్షల మంది విద్యార్థుల్లో 43 శాతం మంది విద్యార్థులు ఇంగ్లీష్ మీడియంలో చదువుతున్నారు. వీరిలో 33.23 శాతం ఎస్టీలు, 49.6 శాతం ఎస్సీలు, 62.5 శాతం బీసీ విద్యార్థులు మాత్రమే ఇంగ్లీష్ మీడియం చదువుతున్నారని తెలిపారు. గతంలోనే పట్టణ ప్రాంతాల్లో ఇంగ్లీష్ మీడియం స్కూల్స్ ఉన్నా గ్రామీణ స్థాయిలో మాత్రం అవి చెప్పుకునే విధంగా లేవని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 'నాడు-నేడు' పేరుతో గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఇంగ్లీష్ మీడియం ప్రవేశ పెట్టేలా అడుగులు వేస్తున్నట్లు వెల్లడించారు. ఒకవేళ 'నాడు-నేడు' కార్యక్రమం విజయవంతం అయితే నారా లేడు అన్న పరిస్థితి వస్తుందన్న ఆందోళన టీడీపీ నేతల్లో నెలకొన్నట్లు పేర్కొన్నారు.



ఇంగ్లీష్ మీడియం విద్యను భోదించేందుకు 98వేల మంది టీచర్లకు ఇఫ్లూ పనిచేస్తున్న నిపుణులతో శిక్షణ ఇప్పిస్తామని మంత్రి ప్రకటించారు. పనిగట్టుకొని విమర్శలు గుప్పిస్తున్న కన్నా లక్ష్మీ నారాయణ, చంద్రబాబు, రామోజీరావు మనవళ్లు తెలుగుమీడియం చదువుతున్నారా అంటూ ప్రశ్నించారు. మేము అమలు చేయబోతున్న ఇంగ్లీష్ మీడియం విధానంలో తెలుగు సబ్జెక్టు తప్పనిసరిగా ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు.

# ఆర్కే బీచ్‌లో స్వచ్ఛభారత్



విశాఖ సిటీ: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని విశాఖ ఆర్కే బీచ్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర నౌకాయాన శాఖ మంత్రి మాన్సుక్ మాండవియ పాల్గొని బీచ్‌లో పడివున్న వ్యర్థ పదార్ధాలు, ఖాళీ సీసాలు, ప్లాస్టిక్ కవర్లు ఏరివేశారు. పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం చేకూరుతుందని, సాగర తీర అందాలను తనివితీరా చూసి ముగ్ధులు కావలసిందే తప్ప సముద్ర తీర అందాలను వర్థ పదార్థాలతో, వాడి పారేసిన ప్లాస్టిక్ సామగ్రితో చిందర వందరగా తయారు చేయరాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ పోర్ట్ ట్రస్ట్ చైర్మన్, డిప్యూటీ చైర్మన్, విదేశీ ప్రతినిధులు, బిజెపి మాజీ ఎంపీ కంభంపాటి హరిబాబు తదితరులు పాల్గొని బీచ్‌లో స్వచ్ఛ భారత్ నిర్వహించారు.



# వచ్చే ఏడాది ఫింటెక్ ఫెస్టివల్ సదస్సు



విశాఖపట్నం: ఇండియా ఫింటెక్ ఫెస్టివల్ (ఐఎస్ఎఫ్) ను వచ్చే ఏడాది నిర్వహించనున్నట్టు ఫింటెక్ అధికారి సునీత నంది, అజిత్ పాటిల్‌లు తెలిపారు. ఈ మేరకు జరిగిన కర్టెన్ రైజర్ కార్యక్ర మంలో వారు మాట్లాడుతూ ముంబై ఫిటెక్ హబ్ (ఎంఎహెచ్), ఫిటెక్ కన్వర్జెన్స్ కౌన్సిల్ (ఎఫ్ సిసి) లతో కలసి దేశంలో ఫింటెక్ కోసం సహకార వృద్ధి పర్యావరణ వ్యవస్థ కోసం పనిచేస్తాయన్నారు. ఈ సదస్సులో ఫింటెక్ రంగంలోని సమస్యలు, సవాళ్లతో పై నిపుణులు చర్చిస్తారన్నారు. ఐఎస్ఎఫ్ ఫిన్టెక్ కన్వర్జెన్స్ కౌన్సిల్ చైర్మన్ నవీన్ సూర్య, ఎస్ బీఐ మ్యూచువల్ ఫండ్ ఈడీ శ్రీనివాస్ జైన్, టాంక్ సేల్, స్ట్రాటజిక్ కన్సల్టెంట్ బీ మోహన్, ఆర్ బీఐ ప్రతినిధి జి పద్మనాభన్ తదితరులు పాల్గొన్నారు.



Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com